



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

బుధవారం 12 నవంబర్ 2025

వైఎస్ఆర్ కడప

పేజీలు - 08


- రూ.4,322 కోట్ల పెట్టుబడులతో 1179.64 ఎకరాల్లో 7 పరిశ్రమల యూనిట్‌లు ఏర్పాటు
- ప్రొద్దుటూరు, మైదుకూరు, పులివెందులలో ఎంఎస్ఎంఈ పార్కులు
- వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేసిన సీఎం చంద్రబాబు
- సంక్షేమం.. సంపద సృష్టి.. అదే ప్రభుత్వ లక్ష్యం..: జిల్లా ఇంచార్జి మంత్రి సవిత
- జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, ఎమ్మెల్యేలు మాధవీరెడ్డి, ఆది, చైతన్య హాజరు

"రాయలసీమ వాసులకు పెద్ద ఎత్తున ఉపాధి కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం, నిర్వహణకు త్వరలో కార్యరూపాన్ని ఇవ్వనుంది.."

# పారిశ్రామిక విప్లవం



2 పేజీలో

కడప బ్యూరో - మేజర్‌న్యూస్

పారిశ్రామిక విప్లవం ప్రారంభమైంది. రాష్ట్ర వ్యాప్తంగా 17 జిల్లాలలోని 50 ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటవుతున్నాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం 'పరిశ్రమలు - ఉపాధి కల్పన'లో భాగంగా ప్రకాశం జిల్లా కనిగిరి పరిధిలోని పెదఈర్లపాడులో ఎంఎస్ఎంఈ పార్కుకు నేరుగా.. రాష్ట్రంలోని ఇతర ఎంఎస్ఎంఈలకు వర్చువల్ విధానంలో ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. కడప జిల్లాలో రూ.4,322 కోట్ల పెట్టుబడులతో 1179.64 ఎకరాల్లో 7 పరిశ్రమల యూనిట్‌లకు, ప్రొద్దుటూరు, మైదుకూరు, పులివెందులలో ఎంఎస్ఎంఈలకు కూడా సీఎం శంకుస్థాపన చేశారు. కడప కలెక్టరేట్ సభాభవన్ నుండి కార్యక్రమాన్ని జిల్లా నేతలు వర్చువల్ విధానంలో వీక్షించారు. జిల్లా ఇంచార్జి మంత్రి మంత్రి ఎస్.సవిత, జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరిలతో పాటు ప్రభుత్వ విప్‌లు జమ్మలమడుగు శాసనసభ్యులు సి.ఆదినారాయణ రెడ్డి, కడప శాసన సభ్యురాలు ఆర్. మాధవి రెడ్డి, కమలాపురం శాసన సభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, ఏపీఐఐసీ డైరెక్టర్ ప్రసాద రెడ్డి హాజరయ్యారు.

## కడప నగరంలో.. రెడ్ అలర్ట్

2లో

ఢిల్లీలో పేలుడు సంఘటన

జిల్లా పోలీసు యంత్రాంగాన్ని అప్రమత్తం చేసిన జిల్లా ఎస్పీ

## 13 నుంచి టెన్త్ పరీక్ష ఫీజు చెల్లింపు



2లో

## కార్యకర్తలే టిడిపి విజయానికి కారణం



8లో

## విద్యతోనే.. పేదరికం దూరం

భారత రత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ 138వ జయంత్యోత్సవ సభలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



2లో

## గంపెడు ఆశతో... శనగ సాగులో రైతులు

అధిక వర్షాలతో ఆలస్యం - విస్తారంగా పంట సాగు



**రాజుపాళెం,మేజర్‌న్యూస్:** అధిక వర్షాలతో బీడు భూముల్లో గడ్డి మొక్కలు పెరిగి వాటి నివారణకు నానా కష్టాలు పడిన రైతాంగం రబీ శనగ పంట సాగుకు ఉపక్రమించారు. ఈ పంట సాగుపై ఎన్నో ఆశలతో ముందుకు వెళున్నారు. ఇప్పటికే శనగ పంట సాగులో రైతులు బిజీగా ఉన్నారు. సోమ,మంగళవారం అన్ని గ్రామాల్లో శనగ పంట సాగు మొదలైంది జిల్లాలో శనగ పంట సాగు చేయడంలో పెద్దముడియం మండలం తర్వాత రెండో స్థానంలో రాజుపాళెం మండలం నిలుస్తుంది. నల్లరేగడి భూములు ఈ ప్రాంతంలో పంటసాగుకు అనుకూలంగా మారాయి మండలంలో చిన్న శెట్టిపల్లె పొట్టిపాడు పర్లపాడు కుమ్మర పల్లె గోపాయ పల్లె గ్రామాల్లో వేల ఎకరాల్లో ప్రతి ఏటా శనగ పంటనే సాగు చేస్తారు ఆ గ్రామాల్లో రైతులు శనగ పంట సాగుపైనే ఆధారపడి ఉన్నారు ..మిగతా 2పేజీలో

## అరటి గెల.. వెల విల..విల

ఆందోళనలో అన్నదాతలు



**తొండూరు, మేజర్‌న్యూస్:** అరటికి గిట్టుబాటు ధర దక్కక రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. గెలలను కోయలేక చెట్ల పైనే వదిలేశార్ను కాయలు మాగుతుండటంతో ఆందోళన చెందుతున్నారు. లక్షలు ఖర్చు చేసి పంట పండిస్తే అప్పులు మూటగట్టుకోవాల్సివస్తోందని ..మిగతా 2పేజీలో

## 13 నుంచి టెన్త్ పరీక్ష ఫీజు చెల్లింపు

**కడప ఎడ్యుకేషన్,మేజర్‌న్యూస్:** ఈ నెల 13 నుంచి 25 వరకు పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫీజు చెల్లించేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ శ్రీనివాసులరెడ్డి తెలిపారు. అపరాధ రుసుముతో ఈ నెల 26 నుంచి డిసెంబర్ 15 వరకు ఫీజు చెల్లించవచ్చని పేర్కొన్నారు. https://bse.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా చెల్లించాలన్నారు. కాగా, పదో తరగతి పబ్లిక్ పరీక్షలు మార్చి 16 నుంచి ఏప్రిల్ 1 వరకు నిర్వహించేందుకు పాఠశాల విద్యాశాఖ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు.

## విద్యతోనే పేదరికం దూరం

**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్:** అందరూ విద్యావంతులైతే... దేశం ఆర్ధికంగా అభివృద్ధి చెందడంతో పాటు పేదరికం కూడా దూరం అవుతుందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి వ్యాఖ్యానించారు. మంగళ వారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో.. భారతరత్న మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ 138వ జయంతి వేడుక కార్యక్రమం జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తోపాటు డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, వక్ఫ్ బోర్డు డైరెక్టర్లు దావూద్ భాక్ష్వి, బెపారి జకీర్ హుసేన్, ఫాస్టర్ శామ్యూల్ బాబులు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. విద్య ద్వారానే సమాజంలో.. పేదరికాన్ని దూరం చేయగలమని, కులం, మతం, వర్గం ఇవేవీ... విద్యకు ప్రమాణికాలు కావన్నారు. భారత దేశ మొట్టమొదటి విద్యాశాఖ మంత్రి, భారత రత్న అవార్డు గ్రహీత మౌలానా అబుల్ కలామ్ ఆజాద్.. విద్యకు ఎంతో ప్రాధాన్యతను ఇచ్చారన్నారు. ఆయన బహుముఖ ప్రజ్ఞాశాలి అని.. స్వతంత్య సమరయోధులుగా, కవిగా, రచయితగా, పాత్రికేయులుగా, విద్యావేత్తగా ఆయన సేవలు చిరస్మరణీయం అన్నారు. ఆయన జయంతి వేడుకను జాతీయ విద్యా దినోత్సవంగా, రాష్ట్ర మైనారిటీ సంక్షేమ దినోత్సవంగా జరుపుకోవడం గర్వించదగ్గ విషయం అన్నారు. ప్రస్తుతం మన దేశం నుండి ప్రపంచ వ్యాప్తంగా.. వివిధ రంగాల్లో విశిష్టమైన సేవలు అందిస్తున్నారంటే.. అందుకు కారణం విద్యారంగానికి మౌలానా అబుల్ కలాం ఆజాద్ చేసిన కృషే అన్నారు. ఆయన కృషీ ఫలితంగానే.. గత 70 ఏళ్ల నుండి ఇప్పటి వరకు మన దేశంలో విద్యాభివృద్ధి సాధ్యమైందన్నారు. ఎవరూ దొంగిలించలేని.. స్థిరమైన ఆస్తి విద్య మాత్రమే అని, ప్రతి విజయానికీ నాంది కూడా విద్యనే.. అన్న నిజాన్ని సభికులను అర్ధమయ్యేలా కలెక్టర్ సందేశమిచ్చారు.
అనంతరం సమావేశానికి హాజరైన మదరసా విద్యార్థులను ఉద్దేశించి ముఖ్య అతిధులు మాట్లాడుతూ.. మన దేశ స్వాతంత్ర్య సమరయోధులు, శాస్త్రవేత్తలను, మహనీయులను, సమాజానికి సేవకులనందించిన ప్రతి ఒక్కరినీ స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమానికి జిల్లా మైనారిటీ సంక్షేమాధికారి అధికారి హిదాయతుల్లా, మైనారిటీ నాయకులు అమీర్ బాబు, మన్సూర్ అలీ, జిలానీ, మైనారిటీ, బీసీ సంక్షేమ శాఖ అధికారులు, ముస్లిం మైనారిటీ పెద్దలు, పలువురు మైనారిటీ అధికారులు సంఘ సేవకులు, మదరసా నిర్వాహకులు, విద్యార్థులు హాజరయ్యారు.

## అరటి గెల.. వెల విల..విల

(మొదటి పేజీ తరువాయి)

వాపోతున్నారు. పూజలు,శుభకార్యాలయాలకు సరైన సమయం ఇది టన్ను ర్ూ12 వేల నుంచి ర్ూ15 వేల వరకు అమ్ముడుపోవాల్ని కానీ బయట ప్రాంతాలకు ఎగుమతి లేక ర్ూ3 వేలు కూడా పలకడం లేదని రైతులు వాపోతున్నారు. ఎప్పటికైనా అధికారులు స్పందించి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరుతున్నారు.

## గురుకుల పాఠశాలలో - విద్యార్థులకు ఆధార్ క్యాంపులు



**లింగాల మేజర్‌న్యూస్ :** లింగాల మండలంలోని ఇప్పట్ల సమీపాన ఉన్న గురుకుల పాఠశాలలో మంగళవారం ఎంఈఓ 1 విశ్వనాథరెడ్డి, మరియు ఎంఈఓ 2 రామకృష్ణయ్య, మాట్లాడుతూ ఇప్పట్ల సమీపాన ఉన్న గురుకుల పాఠశాల నందు విద్యార్థులకు ఆధార్ క్యాంపు నిర్వహించి బయోమెట్రిక్ అప్డేట్ నిర్వహించడం జరిగిందన్నారు.రేపటి నుండి మండలంలో ఉన్న అన్ని ఉన్నత పాఠశాలలో ఆధార్ అప్డేట్ క్యాంపు నిర్వహించడం జరుగుతుందని ఎంఈఓ రామకృష్ణయ్య తెలిపారు. కావున ఆ పరిధిలో ఉన్న పిల్లలందరూ ఈ అవకాశం ప్రతి ఒక్క విద్యార్థినీ, విద్యార్థులు, సద్వినియోగం చేసుకోగలరు. ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పారిశ్రామిక విప్లవం

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం జరిగిన కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి మంత్రి ఎస్.సవిత మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమమే ద్యేయంగా రాష్ట్ర ప్రభుత్వ పాలన సాగిస్తూ.. స్థానిక వనరులతో సంపదను సృష్టించే ప్రణాళికలు, ముందుచూపుతో రాష్ట్ర ముఖ్యమంత్రి ముందు కు వెళుతున్నారని ప్రశంసించారు. అభివృద్దే ద్యేయంగా.. అడుగులేస్తున్న ప్రభుత్వం మనది. ఒకవైపు ప్రజలకు సంక్షేమ పాలన అందిస్తూ.. మరొకవైపు సంపదను సృష్టిస్తూ.. లక్షలాదిమందికి.. ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించే దిశగా.. వనరులను సమకూరుస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి గొప్ప నాయకుడు అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో చుస్తే.. పారిశ్రామిక రంగాన్ని ప్రతిష్టాత్మకంగా తీర్చిదిద్ది.. ప్రపంచ వ్యాప్తంగా రాష్ట్రానికి అత్యధిక సంఖ్యలో పెట్టుబడులను ఆకర్షిస్తున్న విజన్ ఉన్న నాయకుడని కొనియాడారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులనుఏర్పాటు చేసి స్థానిక యువతకు పుష్కలంగా ఉపాధి అవకాశాలను అందించాలన్నదే సీఎం లక్ష్యం అన్నారు. ఈ రోజు జిల్లాలోని ప్రొద్దుటూరు, మైదుకూరు, పులివెందుల నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటుకు శిలాఫలకాలు ఆవిష్కరించడం జరిగిందన్నారు. వచ్చే సంవత్సరంలోగా ఆయా పార్కుల్లో అన్ని రకాల మౌలిక సదుపాయాలను సమకూర్చి స్థానిక ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు యూనిట్లు నెలకొల్పుకునే అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. ప్రత్యేకించి.. వైఎస్ఆర్ కడప జిల్లాకు అపారమైన సహజ వనరులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఒక వైపు పారిశ్రామికంగా, మరోవైపు వ్యవసాయ ఉద్యాన పరంగా అపారమైన ఉత్పత్తి సామర్థ్యం ఉందన్నారు. ఇప్పటికే జిల్లాలో పారిశ్రామిక విప్లవం మొదలైందన్నారు. జిల్లాలో ఏపీఐఐసి ఆధ్వర్యంలో వేలాది ఎకరాల్లో.. పలు భారీ పరిశ్రమలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలతో.. త్వరలోనే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అందనున్నాయన్నారు.

**రూ.4,322 కోట్ల పెట్టుబడులతో 7 పరిశ్రమలు..**

జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ.. జిల్లాలో పరిశ్రమల అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా మంచి సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. కడప జిల్లాలో ఏపీఐఐసీకి సంబంధించి రూ.4,322 కోట్ల పెట్టుబడులతో 1179.64 ఎకరాల్లో 7 పరిశ్రమల యూనిట్ (ఎనర్జీ- 1,ఐటీ -1 ఐఅండ్‌సి- 5) లకు రాష్ట్ర ముఖ్యమంత్రి శంకుస్థాపనలు చేయడం జరిగిందన్నారు. జిల్లా కేంద్రానికి అతి సమీపంలో ఉన్న కొప్పర్తి పారిశ్రామిక వాడను.. రాష్ట్రంలోనే మోడల్ ఇండస్ట్రియల్ పార్కుగా తీర్చిదిద్దేందుకు జిల్లా యంత్రాంగం కృషిచేస్తోందన్నారు. అందులో భాగంగంగానే.. కొప్పర్తి పారిశ్రామిక వాడలో జిల్లాకే తలమానికంగా ఎలక్ట్రానిక్ మాన్యుఫాక్చరింగ్ క్లస్టర్ (ఈఎంసీ) క్లస్టర్ లో పరిశ్రమలు రూపు దిద్దుకుంటున్నాయన్నారు. ఎన్నో ప్రతిష్ఠాత్మకమైన కంపెనీలు కొప్పర్తి పారిశ్రామిక వాడలో ఏర్పాటవుతున్నాయని.. దీంతో జిల్లా యువతకు భారీగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు, కాంట్రాక్టర్లకు, పెట్టుబడిదారులకు మంచి అవకాశాలు పెరగనున్నాయని.. భవిష్యత్తులో జిల్లా పారిశ్రామికంగా మరింత అభివృద్ధిలోకి రానుందని తెలిపారు.
రాయలసీమ వాసులకు పెద్ద ఎత్తున ఉపాధి కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం, నిర్వహణకు గాను త్వరలో కార్యరూపాన్ని




ఇవ్వనుందన్నారు. బెంగుళూరు-విజయవాడ ఎక్స్‌ప్రెస్ హైవే మన జిల్లాను కలుపుతూ వెళ్లడంతో పాటు, విమానయాన సర్వీసులను విస్తరించడం వంటి చర్యలు.. జిల్లాలో పరిశ్రమల అభివృద్ధికి, ఉత్పత్తుల రవాణాకు అనుకూలంగా వుంటుందన్నారు. జిల్లాలోని యూసీఐఎల్ రాష్ట్రానికీ ప్రధాన అణుశక్తి వనరుగా ఉపాధికి ఊతంగా వెలుగొందుతోందన్నారు.

**ఎంఎస్ఎంఈలు దేశ ఆర్థిక బలోపేతానికి కీలకం..**

జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ.. ఎంఎస్ఎంఈలు అనేవి మన దేశ ఆర్థిక బలోపేతానికి ఎంతో ప్రాధాన్యత నిస్తున్నాయని.. ఆ దిశగా.. కూటమి ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈల పార్కులను ఏర్పాటు చేస్తోందన్నారు. కమలాపురం పరిధిలోని కొప్పర్తి, బద్వేలులోని గోపవరం, జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, మైదుకూరు నియోజకవర్గాల్లో ఎపిఐఐసి ఎంఎస్ఎంఈ పార్కులను ఏర్పాటు చేసి.. లక్షల మందికి ఉపాధి అవకాశాలను కల్పించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే చాలా యూనిట్లు నిర్వహణలో ఉంటూ.. రెండవ యూనిట్ల ఏర్పాటు, ప్రొడక్షన్లలోకి అడుగిడాయన్నారు.

**కడప పారిశ్రామిక అభివృద్ధి రాష్ట్రానికే ఆదర్శం..**

కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి మాట్లాడుతూ.. వైఎస్సార్ కడప జిల్లా.. రాష్ట్రానికే తలమానికంగా.. పారిశ్రామిక రంగంలో ప్రగతి పథంలో అడుగులేస్తున్నందుకు గర్వంగా ఉందన్నారు. ఇప్పటికే మొదలైన పారిశ్రామిక విప్లవంతో.. దేశీయ పారిశ్రామిక వేత్తలనే కాకుండా.. విదేశీ కంపెనీలు, పెట్టుబడిదారులను సైతం జిల్లా ఆకట్టుకుంటోందని.. తాజాగా ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటుకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయడం.. జిల్లాకు శుభ పరిణామం అన్నారు. కడపలో కూడా ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.

**నూతన పారిశ్రామిక వేత్తలకు ప్రభుత్వ ప్రోత్సహం..**

కమలాపురం ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలో లక్షలాది మందికి జీవనోపాధి కల్పన దిశగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పారిశ్రామిక అవకాశాలను అందిస్తున్నాయన్నారు. జిల్లాలో ప్రధాన ఉపాధి వనరుల ఖిల్లాగా కొప్పర్తి ఏపీఐఐసీ మెగా ఇండస్ట్రియల్ హబ్ వెలుగొందుతోందని, ఉద్యోగ ఉపాధి అవకాశాలకు కొరత లేదని జిల్లా యువత ప్రభుత్వాలు అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నైపుణ్య పరంగా ప్రభుత్వం యువతకు అన్ని రంగాల్లో శిక్షణ కూడా అందిస్తుందని.. నూతన ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు కూడా ప్రోత్సాహం అందివ్వడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జిఎం చాంద్ భాష, ఏపిఐఐసి జెడ్ఎం శ్రీనివాస మూర్తి, పారిశ్రామిక వేత్తలు, సంబంధిత అధికారులు, తదితరులు హాజరయ్యారు.

## కడప నగరంలో రెడ్ అలర్ట్

(మొదటి పేజీ తరువాయి)



**కడప క్రైమ్,మేజర్‌న్యూస్:** దేశ రాజధాని ఢిల్లీలో సోమవారం రాత్రి కారు బాంబు పేలుడు ఘట నతో కడప నగరంలో పోలీసు యంత్రాంగం అప్రమత్తమయింది. నగర వ్యాప్తంగా రెడ్ అలర్ట్ ప్రక టించారు. జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు నగరంలో ఏకకాలంలో ఆకస్మికతనిఖీలు పోలీసులు చేపట్టారు. అంతేకాకుండా కడప జిల్లా వ్యాప్తం గా ఏకకాలంలో ముమ్మరంగా బస్ స్టేషన్లు. రైల్వే స్టేషన్ తదితర రద్దీ ప్రాంతాలలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు.ఈ సంధర్భంగా పోలీస్ అధికా రులు ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణే ద్యేయంగా మంగళవారం ఆకస్మికంగా బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్, లాడ్జిలు తదితర రద్దీ ప్రాంతాల్లో తనిఖీలు విస్తృతం చేశారు. జిల్లా వ్యాప్తంగా పోలీసు బృందాలు విస్తృతంగా వాహన తనిఖీలు ముమ్మరం చేశారు. బస్ స్టాండ్ లలో, రైల్వే స్టేషన్ లలో అనుమానస్పద లగేజ్‌లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనుమానితులను పట్టుకొని విచారించారు.

## గంపెడు ఆశతో...శనగ సాగులో రైతులు

(మొదటి పేజీ తరువాయి)



గత ఏడాదిరబీలో22302 వేల ఎకరాల్లో సాగైన శనగ పంట అంతకుమించి ఎక్కువ విస్తీర్ణంలో పంట సాగయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి అక్టోబర్ నెలలోనే సాగు కావలసిన ఈ పంటకు ఎక్కువ వర్షాలు నమోదు కావడంతో పంట సాగుకు ఆలస్యమైంది పకృతి అనుకూలిస్తే ఈ పంట సాగులో మంచి దిగుబడులు వస్తాయనే గంపెడు ఆశతో రైతులు ఉన్నారు ఈఏడు ఖరీఫ్ లో అరకొరగా పత్తి కంది పంటలు సాగు చేశారు ఆ తర్వాత మినుము పంట సాగైనా అధిక వర్షాలతో రైతులు కష్టాలు పడుతున్నారు ఉధృతంగా పురుగు ఉధృతి పంట రంగు మారడం తదితర వాటితో నష్టాలు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి శనగ పంట సాగులో వాతావరణ పరిస్థితులు అనుకూలిస్తేనే రైతులు గట్టెక్కుతారు.

## కోటి సంతకాల సేకరణకు విశేష స్పందన



**పులివెందుల, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ ఆధ్వర్యంలో చేపట్టిన కోటి సంతకాల సేకరణకు ప్రజల నుంచి విశేష స్పందన వస్తుందని వైఎస్ఆర్సిపి నాయకులు రవికుమార్ వినయ్ కుమార్ శేఖర్ రాజాలు అన్నారు. మంగళవారంలోని 9వ వార్డు గుంత బజారులో ఇంటింటికి వెళ్లి కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని పేద మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్యం అందించే విధంగా అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా 17 మెడికల్ కళాశాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత. మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ చేయడం పట్ల ప్రజలు అసంతృప్తిగా ఉన్నారన్నారు ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాల ప్రైవేటీకరణను ఆపాలన్నారు. ఈ కార్యక్రమంలో 9వ వార్డుకు చెందిన ఎస్ రవికుమార్ వినయ్ కుమార్ రెడ్డి శేఖర్ రాజా షబ్బీర్ రమేష్ బాబు గుంత బజారు ప్రజలు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ విధానాలను ఉపసంహరించుకోవాలి



**పులివెందుల,మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీల ప్రైవేటుకరణ విధానాల ను ఉపసంహరించుకోవాలని కోరుతూ పులివెందుల పట్టణంలోని గుంత బజార్ శివాలయం తదితర ప్రాంతాలలో మంగళవారం సంతకాల సేకర కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా వైఎస్ఆర్సిపి వాలంటరీ వింగ్స్ జిల్లా వైఎస్ఆర్సిపి వాలంటరీ వింగ్ సెక్రటరీ టెంకాయలు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి కోటి సంతకాల కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణ పై ప్రజా ఉద్యమం నిర్వహించడం జరుగుతుందన్నారు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కడప ఎంపీ వైస్ అవినాష్ రెడ్డి మేరకు కోటి సంతకాల కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా విశేష స్పందన లభిస్తుందన్నారు. వైఎస్ఆర్సీపీ ప్రభుత్వ హయాంలో 17 మెడికల్ కాలేజ్ లకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చంద్రబాబునాయుడు మెడికల్ కళాశాలల ప్రైవేటు పరం చేయడం మంచిది కాదన్నారు అలాగే 12న నిర్వహించే ర్యాలీ లో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రవికుమార్ వినయ్ కుమార్ శేఖర్ రాజా రమేష్ బాబు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.ం

## ముఖ్యమంత్రి పరిశ్రమలు వర్చు వల్ గా ప్రారంభించే కార్యక్రమంలో ఏపీ ఐసీసీ డైరెక్టర్ ప్రసాద్ రెడ్డి




**బద్వేల్, మేజర్‌న్యూస్ :** కడప జిల్లా పరిధిలోని పరిశ్రమలు సోమవారం కడప జిల్లా కలెక్టరేట్ లోని వర్చువల్ విధానంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పరిశ్రమలు ప్రారంభించే కార్యక్రమంలో భాగంగా కడప జిల్లా వర్చువల్స్ వీడియో కాన్ఫరెన్స్‌లో కడప జిల్లా ఇన్చార్జి మినిస్టర్ సబితా, కడప జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ , జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పుత్త చైతన్య రెడ్డి అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏపీ ఐసీసీ డైరెక్టర్ వద్దిబోయిన ప్రసాద్‌రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కృత్రిమ మేధస్సు తోపాటు మానవతా విలువలు మరింత ముఖ్యం

### వై.వి.యు. వి.సి. బెల్లంకొండ రాజశేఖర్



**వై.వి.యు., పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్:** కృత్రిమ మేధస్సు యుగంలో మానవతా విలువలు, సృజనాత్మకత, నైతిక స్పృహను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని యోగివేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ స్పష్టం చేశారు. జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా యోగి వేమన విశ్వవిద్యాలయం సర్ సి.వి. రామన్ సైన్స్ భవనంలోని “ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అండ్ ఎడ్యుకేషన్ : ప్రిజర్వింగ్ హ్యూమన్ ఏజెన్సీ ఇన్ ఏ వరల్డ్ ఆఫ్ ఆటోమేషన్ “అనే అంశంపై అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. భారతదేశ తొలి కేంద్ర విద్యామంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఉపకులపతి ప్రొఫెసర్ రాజశేఖర్ బెల్లంకొండ అధ్యక్షత వహించి మాట్లాడుతూ కృత్తిమ మేథను ఆహ్వానిస్తునే మానవత్వాన్ని మరిచిపోకూడదన్నారు. కర్నూల డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్ వై. నరసింహులు కీలక ఉపన్యాసం చేస్తూ డిజిటల్ లెర్నింగ్ వాతావరణాలలో మానవత్వం ప్రాముఖ్యతను విశదీకరించారు. విద్యా సాంకేతికత మధ్య ఉన్న సంబంధాన్ని విశ్లేషించారు. గౌరవ అతిథి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి. పద్మ, యోగి వేమన విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టి. శ్రీనివాసులు నైతిక పౌరుల నైతికతను రూపొందించడంలో విద్య పాత్రపై కీలకమన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రధాన మంత్రి –ఉచ్చరతా శిక్షా అభియాన్ (పి.ఎం.యు.ఎస్.హెచ్.ఎ) సమన్వయకర్త డాక్టర్ టి. చంద్రశేఖర్ సమన్వయం చేశారు. యోగి వేమన విశ్వవిద్యాలయం ఉర్దూ విభాగం అధిపతి ప్రొఫెసర్ కె. రియాజున్నిసా ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని పీఎం ఉష, మైనారిటీ సెల్,ఉర్దూ విభాగం సంయుక్తంగా నిర్వహించగా పెద్ద సంఖ్యలో అధ్యాపకులు, స్కాలర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్టీయు జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శిగా గోశెట్టి రామమోహన్



**మైదుకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రోపాధ్యాయ సంఘం 79వ కౌన్సిల్ సమావేశం మంగళవారం వేంపల్లి ఎస్ఎన్ఆర్ కళ్యాణ మండపంలో ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో మైదుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న గోశెట్టి రామమోహన్‌ను ఎస్టీయు జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగింది. అలాగే అన్నలూరు మండల ప్రజా పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న సంజీవి గారి రమణయ్యను మైదుకూరు రీజియన్ కన్వీనర్ గా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎస్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి కూశెట్టి పాలకొండయ్య తెలిపారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యా ,ఉపాధ్యాయ రంగ సమస్యల పరిష్కారానికి ఎస్టీయు ఎల్లపుడూ కృషి చేస్తుందని తెలిపారు. జిల్లాకు ఎన్నికైన వారిని మైదుకూరు ఎస్టీయు మండల శాఖ అధ్యక్షుడు జి.కిరణ్ కుమార్,ప్రధాన కార్యదర్శి ఈనెపాటి ఈశ్వరయ్య ,ఆర్థిక కార్యదర్శి విజయనరసింహ రాజు, ఎస్టీయు నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## ఢిల్లీలో కారు బాంబు పేలుడు బాధాకరం

### మాజీ ఆప్కాస్ స్టేట్ బోర్డు మెంబర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** దేశ రాజధాని ఢిల్లీలో సోమవారం సాయంత్రం భారీ పేలుడు పట్ల మాజీ ఆప్కాస్ స్టేట్ బోర్డు మెంబర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం రద్దీగా ఉండే చారిత్రక ఎర్రకోటకు అతి సమీపంలో ఓ కారులో భారీ పేలుడు సంభవించింది. దాని ధాటికి అనేక వాహనాలు బుగ్గి పాలయ్యాయి. తొమ్మిది నిండు ప్రాణాలు అగ్నికి ఆహుతికాగా, 24 మందికి గాయాలయ్యాయి. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉంది. ఇటువంటి చర్యలకు పాల్పడిన వారిని వెంటనే కేంద్ర ప్రభుత్వం కఠినంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇటువంటి చర్యలు మరల పునరావతం కాకుండా కేంద్ర ప్రభుత్వ దృష్టి సారించాలి అన్నారు. మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## రిమ్స్ మెడికల్ కళాశాలలో ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి



కడప రిమ్స్, మేజర్‌న్యూస్: భారతరత్న,జ్ఞానపీఠ అవార్డు గ్రహీత,స్వాతంత్ర్య సమరయోధుడు,స్వతంత్ర భారతదేశ తొలి విద్యామంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా రిమ్స్ కళాశాలలో స్మారక కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ టి.జమున, ఎండి ప్రిన్సిపల్,అడిషనల్ డిఎంఈ డాక్టర్ వై.విజయ్ కుమార్ రెడ్డి,వైస్ ప్రిన్సిపల్ (అకాడమిక్)డాక్టర్ కె. పెంచలయ్య,వైస్ ప్రిన్సిపల్ (అడ్మినిస్ట్రేషన్)డాక్టర్ టి.లక్ష్మి సుశీల,వైస్ ప్రిన్సిపల్ (అకాడమిక్) డాక్టర్ బి.నాగ శ్రీలత,వైస్ ప్రిన్సిపల్ (అకాడమిక్) డాక్టర్ కే.కళ్యాణి పాల్గొని సందర్భంగా అధికారులు మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలను స్మరించారు.ఆయన విద్యను ప్రతి ఒక్కరికి అందుబాటులోకి తీసుకువచ్చేందుకు చేసిన కృషి అభినందనీయమని పేర్కొన్నారు. ప్రస్తుత భారత విద్యా నిర్మాణానికి పునాది వేసింది ఆజాద్ గారేనని ఆయన జాతీయ విద్యా విధానం రూపకల్పనలో కీలక పాత్ర పోషించారని ఈ సందర్భంగా వారు గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## పంటలకు చీరలే శ్రీరామరక్ష



పులివెందుల, మేజర్‌న్యూస్: పులివెందుల ప్రాంతంలోని రైతులు సాగు చేసిన పంటలు కాపాడుకునేందుకు చీరలనే శ్రీరామరక్షగా వాడుతున్నారు. పులివెందుల మండల పరిధిలోని కొత్తపల్లి మున్సిపాలిటీ పరిధిలోని వెంకటాపురం యలమవారిపల్లి అచ్చవెల్లి తదితర గ్రామాలలో రైతులు వివిధ అడవి జంతువుల నుంచి పంటలను కాపాడుకునేందుకు చీరలనే రక్షణగా వాడుతున్నారు పంటల చుట్టూ చీరలను రక్షణగా వాడడం వల్ల వివిధ జంతువులు పంటల్లో కి ప్రవేశించకుండా ఉంటాయని రైతన్నలు అంటున్నారు. ఇలా పంటలకు చీరలను శ్రీరామరక్షగా వాడటం వల్ల చాలామంది రైతులు తమ పంటలను కాపాడు కోవడానికి చీరలనే శ్రీరామరక్షణగా వాడుతున్నారు

## 16న తొగట వీర క్షత్రియుల కార్తీక మాస వనభోజనం



**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** ఈనెల 16న ఆదివారం ఉదయం 10 గంటలకు కనుమలోపల్లి శనీశ్వరాలయం పక్కన ఉన్న 108 శివలింగాల మహాలింగేశ్వర స్వామి సన్నిధిలో కడప నగర తొగటవీరక్షత్రియుల కార్తీకమాస వనభోజన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తొగటవీర క్షత్రియ సంక్షేమ సంఘం కడప నగర శాఖ అధ్యక్షులు కళ్యా సుధాకర్, ప్రధాన కార్యదర్శి పల్లా నరసింహారావు తెలిపారు.మంగళవారం ఎర్రముక్కపల్లిలోని సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కార్యక్రమంలో మహిళలకు పిల్లలకు ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి బహుమతులు అందజేస్తామన్నారు. ముఖ్య అతిథులుగా కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, ప్రభుత్వ విప్,కడప శాసన సభ్యురాలు రెడ్డెప్ప గారి మాధవి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, వైఎస్ఆర్ కడప జిల్లా అధ్యక్షులు రెడ్డెప్ప గారి శ్రీనివాస రెడ్డి హాజరవుతారన్నారు. కుల బాంధవులు కుటుంబ సమేతంగా పాల్గొని విజయవంతం చేయాలన్నారు. అతిథులచే నూతన సంవత్సర కాలమానిని కూడా ఆవిష్కరిస్తామన్నారు. ఈ సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ ఉమ్మడిశెట్టి సుబ్రహ్మణ్యం, కోశాధికారి టేకూరి సుదర్శన్, ఆర్గనైజింగ్ కార్యదర్శి పల్లా మురళీకృష్ణయ,ఉపాధ్యక్షులుచౌడం సూరిబాబు, వెలిగండ్ల సుబ్బరాయుడు, బొలిశెట్టి వెంకటస్వామి, దోండ్ల వెంకటరమణ, టేకూరి పుష్పాంగద, కాల్వ వాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉంది

### టిడిపి పులివెందుల ఇన్‌ఛార్జి బిటెక్ రవి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తోందని, ప్రతి సమస్యకు పరిష్కారం అందించడమే లక్ష్యమని పులివెందుల టీడీపీ ఇన్‌ఛార్జి బీటెక్ రవి అన్నారు. మంగళవారం పులివెందుల టీడీపీ కార్యాలయంలో ప్రజా దర్బార్‌ను నిర్వహించిన ఆయన ప్రజల సమస్యలను స్వయంగా విని, తక్షణ పరిష్కారానికి తగిన సూచనలు ఇచ్చారు. అవసరమైతే ప్రజల సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని అత్యున్నత ప్రాధాన్యంగా భావిస్తున్నారు. అదే దిశగా మేము ప్రతి ప్రాంతంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## అబుల్ కలాం ఆజాద్ గొప్ప రాజనీతిజ్ఞుడు

### మాజీ ఎంపీ డా.ఎన్.తులసిరెడ్డి



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ గొప్ప రాజనీతిజ్ఞుడని మాజీ రాజ్యసభ సభ్యుడు డా.ఎన్.తులసిరెడ్డి కొనియాడారు. మంగళవారం ఆజాద్ 137వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పటిష్టత, అభివృద్ధికి మౌలానా ఆజాద్ కృషి చేశారన్నారు. ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొని పదేళ్ల పాటు దుర్భర జీవితాన్ని గడిపారన్నారు. హిందూ, ముస్లిం సఖ్యతకు కృషి చేశారన్నారు. దేశ తొలి విద్యా శాఖ మంత్రిగా పదేళ్ల పాటు విద్యారంగంలో ఎన్నో విప్లవాత్మక విధానాలు అమలుకు, వయోజన విద్యపై దృష్టి సారించారన్నారు. ఆయన మంత్రి హయాంలో మొదటి ఐఐటి స్థాపన, యూనివర్సిటికీ గ్రాంట్స్ కమిషన్ ఏర్పాటైనట్లు వివరించారు. ఆయన జన్మదినాన్ని జాతీయ విద్యా దినోత్సవంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించినట్లు తెలిపారు. కార్యక్రమంలో డా.సుబ్రమణ్యం, రామకృష్ణ, అమర్, ఉత్తన్న, నాగరాజు, రవీంద్రనాథ్ రెడ్డి, బద్రీ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేద్దాం-ప్రాణదాతలవుదాం

### ఎస్టీయు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పి.రమణారెడ్డి



**కలసపాడు మేజర్‌న్యూస్ :** రక్తదానంపై ఉన్న అపోహలు విడనాడి ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడానికి ముందుకు రావాలని ఎస్టీయు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పి.రమణారెడ్డి కోరారు. పోరుమామిళ్లలోని ఓఎల్ఎఫ్ ఆసుపత్రి నందు అత్యవసర చికిత్స నిమిత్తం ఓ మహిళకు రక్తదానం చేసిన తదనంతరం రమణారెడ్డి కలసపాడులో మాట్లాడుతూ, తాను ఇప్పటికి 18 సార్లు రక్తదానం చేసినట్లు తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానం నూతనపుంతలు తొక్కుతున్న నేటి ఆధునిక యుగంలో కూడా రక్తానికి ప్రత్యామ్నాయం లేదనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. సరి అయిన సమయానికి రక్తం లభించక ఎందరో ప్రాణాలు పోగొట్టుకోవడం జరుగుతుందని అటువంటి పరిస్థితుల్లో రక్తదానం ప్రాముఖ్యతను నేటి యువత తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రక్తం దానం చేయడం వల్ల ఆరోగ్యం మెరుగుపడుతుందే తప్ప,నష్టం కలుగజేయదనే విషయాన్ని ప్రముఖ వైద్యులు సైతం చెబుతున్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చు అన్నారు. ఉపాధ్యాయ సంఘం నాయకులుగా కేవలం ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారంలోనే కాకుండా,సమాజ సేవకు సైతం మేము ఎల్లప్పుడూ ముందుంటామన్నారు. అదేవిధంగా రక్తదానంతో పాటు నేత్రదానం,అవయవదానంపై కూడా అవగాహన పెంపొందించుకొని సమాజసేవకు నేటి యువత సంసిద్ధులుగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఓఎల్ఎఫ్ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది 18సార్లు రక్తదానం చేసిన రమణారెడ్డిని అభినందించారు.

## కడప విమానాశ్రయంలో భద్రతా ఏర్పాట్లపై సమీక్ష



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** ఈనెల12న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నమయ్య జిల్లా చిన్నమండెం పర్యటన నేపథ్యంలో ఎయిర్ పోర్ట్ లో చేపట్టాల్సిన భద్రతా చర్యలపై మంగళవారం జిల్లా ఎస్.పి నచికేత్ విశ్వనాథ్ పోలీసుశాఖ, ఇతరశాఖల అధికారులతో అడ్వాన్స్‌సెక్యూరిటీ లైజన్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని పోలీస్ అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్.పి ఆదేశించారు. అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని వారికి సూచించారు. సమావేశంలో అదనపు ఎస్.పి బి.రమణయ్య, స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి ఎన్.సుధాకర్, కడప డి.ఎస్.పి ఎ.వెంకటేశ్వర్లు, కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, కమలాపురం సి.ఐ ఎస్.కె రోషన్, ఆర్.ఐ లు శివరాముడు, సోమశేఖర్ నాయక్, ఎయిర్ పోర్ట్ డైరెక్టర్ సుజిత్ కుమార్ పొద్దార్, వైద్య, విద్యుత్, అగ్నిమాపక, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఢిల్లీ బాంబు పేలుడు సంఘటన అమానుషం

### మృతులకు సంతాపం తెలిపిన దళిత్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోలా ప్రసాద్



**పులివెందుల మేజర్‌న్యూస్:** దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట వద్ద జరిగిన కారు బాంబు పేలుళ్ల సంఘటన అత్యంత అమానుషమని దళిత్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోలా ప్రసాద్ అన్నారు. దేశ రాజధాని ఢిల్లీలో సోమవారం రాత్రి జరిగిన బాంబు పేలుళ్ల సంఘటనపై ఆయన మీడియాతో మాట్లాడారు అమాయక ప్రజలు 9మంది మృతి చెందడం20మంది గాయలబారిన పడటం తీవ్ర విచారకరమన్నారు. ఏమాత్రం దయ లేకుండా అన్యం పుణ్యం ఎరుగని సామాన్య ప్రజల పట్ల ఇంతటి క్రూరంగా వ్యవహరించడం పిరికిచర్య అని పేర్కొన్నారు. ఈ పేలుళ్లకు బాధ్యులైన వారిపై తక్షణం కఠిన చర్యలుతీసుకోవాలనీ.మృతుల కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నామన్నాడు.రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్కరూ ఇటువంటి, సంఘటనలు తీవ్ర స్థాయిలో ఖండించాలని ఆయన కోరారూ. ఈ దాడిలో మృతి చెందిన కుటుంబాలకు ఒక్కొక్కరికి కోటి రూపాయలుఎక్స్ గ్రేషియాలి లిప్రకటించాలి అలాగే క్షతగాత్రులను ప్రభుత్వం ఉచితంగా వైద్యం అందించి 50 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ప్రకటించవలసిందిగాలిప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఉదోన్నతులు కల్పించాలని జెసికి వినతి



**కడప రూరల్ మేజర్‌న్యూస్:** ఉమ్మడి జిల్లాలో వాణిజ్య పన్నుల శాఖలోని నోడల్ డివిజన్లలో సీనియర్ అసిస్టెంట్లను, జీఎస్టీవో గా ఉదోన్నతులు కల్పించాలని ఉమ్మడి జిల్లా ఎన్జీవోస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేష్ బాబు ఆదేశానుసారం సభ్యులు మంగళవారం ఆ శాఖ చిత్తూరు జాయింట్ కమిషనర్ రవీంద్ర నాథ్ రెడ్డిని వినతి ద్వారా కోరారు. స్పందించిన ఆయన నామినేషన్ రోల్స్ అడుగుతామని తెలియజేశారు.కార్యక్రమంలో రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ గంగాధర్, కడపడివిజన్ ప్రెసిడెంట్ యాసిస్ ఖాన్, కడప డివిజన్ అసోసియేటెడ్ ప్రెసిడెంట్ మధుసూదన్ రెడ్డి, కడప డివిజన్ ట్రెజరర్ ఎల్లారెడ్డి, ప్రసాద్ రెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్రికెటర్ చరణిరెడ్డిని కలిసిన అమ్మిరెడ్డి నాగేంద్ర ప్రసాద్ రెడ్డి



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** మహిళా క్రికెట్ ప్రపంచకప్ గెలిచిన క్రికెట్ టీం సభ్యురాలు, శ్రీచరణి రెడ్డి ని ధర్మల్ లోని అమె నివాసంలో మర్యాదగా పూర్వకంగా కలిసిన దువ్వూరులోని చిన్నసింగనపల్లె గ్రామానికి చెందిన అమ్మిరెడ్డి నాగేంద్రప్రసాద్ రెడ్డి మంగళవారం శ్రీచరణీరెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రపంచకప్ గెలిచి దేశానికి మంచి పేరు తెచ్చారని, మీరు క్రికెట్లో మరెన్నో విజయాలు సాధించి దేశానికి రాష్ట్రానికి వైఎస్ఆర్ జిల్లాకు పేరు తీసుకురావాలని ఆయన చరణిరెడ్డిని సూచించారు. అనంతరం శ్రీచరణిరెడ్డిని సన్మానించారు.

## ఎస్టీయూఏపీ జిల్లా అధ్యక్షుడికి ఘన సన్మానం



**వేంపల్లె మేజర్‌న్యూస్:** ఎస్టీయూఏపీ రాష్ట్రోపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు నర్రెడ్డి సంగమేశ్వరరెడ్డిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ రాజ్యసభ సభ్యుడు డా.నర్రెడ్డి తులసిరెడ్డి మాట్లాడుతూ విద్యారంగం ఎంతో విశిష్టమైందని, ఉపాధ్యాయుని పాత్ర ప్రముఖమైందన్నారు. విద్యా, ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలపై ఎస్టీయూఏపీ రాష్ట్రోపాధ్యాయ సంఘం నిర్మాణాత్మక కృషి చేస్తుందన్నారు. ఆ సంఘం జిల్లా అధ్యక్షునిగా సంగమేశ్వర రెడ్డి, కార్యదర్శి ధర్మారెడ్డి, వేంపల్లె మండల శాఖ అధ్యక్షునిగా గోవిందు ఎన్నిక కావడం హర్షణీయం అన్నారు. ఈ కార్యక్రమంలో డా.సుబ్రమణ్యం, రామకృష్ణ, అమర్నాథరెడ్డి, ఉత్తన్న, రవీంద్రనాథ్ రెడ్డి, నాగరాజు, బద్రీ పాల్గొన్నారు.

## పోలీస్ కార్యాలయంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు

**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** దేశ తొలి విద్యా మంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు భారతరత్న శ్రీ మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా జిల్లా ఎస్.పి నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు ఏ.ఆర్ అదనపు ఎస్.పి బి.రమణయ్య మంగళవారం చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా పోలీస్‌కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఏ.ఆర్‌అదనపు ఎస్.పి మాట్లాడుతూ మౌలానా ఆజాద్ జయంతిని దేశంలో జాతీయ విద్యా దినోత్సవంగా జరుపుకుంటారని తెలిపారు. విద్యాభివృద్ధికి విశేషంగా కృషి చేశారని, విద్యారంగానికి ఆయన చేసిన సేవలు ఎనలేనివని కొనియాడారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారి అసలు పేరు "మొహియుద్దీన్ అహ్మద్", 'అబుల్ కలాం' అనేది అతని బిరుదు, 'ఆజాద్' అనేది కలం పేరు. ఆయన ప్రఖ్యాత పండితుడు, కవి. మౌలానా అబుల్ కలాం ఆజాద్ అరబిక్, ఇంగ్లీష్, ఉర్దూ, హిందీ, పర్షియన్, బెంగాలీ మొదలగు అనేక భాషలలో ప్రావీణ్యుడు. భారత ప్రభుత్వంలో 11సంవత్సరాల పాటు విద్యాశాఖామంత్రిగా పని చేసాడని వివరించారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ భారత స్వాతంత్ర్య సమర ఘట్టంలో ముఖ్య నాయకులలో ఒకరని, దేశ స్వాతంత్రం కొరకు అనేక మార్లు జైలుకు వెళ్లారని, హిందూ ముస్లింల ఐక్యతను పెంపొందించటానికి విశేష కృషిచేసిన ఆ మహనీయున్ని నేటి తరం యువత ఆదర్శంగా తీసుకోవాలని ఏ.ఆర్ అదనపు ఎస్.పి




సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ లు శివరాముడు, శ్రీశైల రెడ్డి, సోమశేఖర నాయక్, డి.పి.ఓ ఏ.ఓ వెంకటరమణ, ఆర్.ఎస్.ఐ లు వెంకటేశ్వర్లు, స్వామినాయక్, అప్పలనాయుడు, డి.పి.ఓ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జడ్పీ బాలుర హైస్కూల్ విద్యార్థిని జాతీయ స్థాయి అథ్లెటిక్స్‌కు ఎంపిక



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నందు 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని షేక్ జాస్మిన్ (1) శ్రీకాకుళం జిల్లా పలాసలో జరిగిన అండర్ 14 రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ హైజంప్ పోటీలలో రెండవ స్థానం సాధించి నేషనల్ స్థాయిలో జరిగే పోటీలకు అర్హత సాధించింది. (2) 4-100 మీటర్ల రిలే పోటీలలో మూడవ స్థానం సాధించగా (3) ఇదే పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న దాదాపీర్ అనే విద్యార్థి డిస్కస్ త్రోలో నాలుగవస్థానం సాధించడం జరిగింది. వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. వెంకటసుబ్బారెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు ఆర్. సుబ్బారావు, కొండయ్య, వెంకటరమణ, బాలయ్య,నాగరాజారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు వీరిని అభినందించారు. ప్రధాన ఉపాధ్యాయుడు సుబ్బారెడ్డి మాట్లాడుతూ మా పాఠశాల నుంచి క్రీడలలో ముగ్గురు పథకాలు సాధించడం అదేవిధంగా నేషనల్ స్థాయి క్రీడలలో పాల్గొనేందుకు అర్హత సాధించడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు విద్యార్థులను అభినందించారు.

# గోపవరంలో పొలం పిలుస్తోంది

### మండల వ్యవసాయ అధికారి విజయరావు




**బద్వేల్ (గోపవరం) మేజర్‌న్యూస్ :** బద్వేల్ నియోజకవర్గంలోని గోపవరం మండలం గోపవరం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి విజయరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి విజయరావు మాట్లాడుతూ వరిపంటలో ఈ సమయంలో వచ్చే మానిపండు తెగులు గమనించి ముందస్తు చర్యలో భాగంగా విత్తనశుద్ధి చేసిన విత్తనాలు నాటుకోమని తెలపడం జరిగినది, అదేవిదంగా రసాయన ఎరువులు వాడకం తగ్గించి ప్రకృతి వ్యవసాయ పద్ధతులపైన ద్రుష్టి సారించాలి అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయంలో డెమో బాగంగా ఘన జీవామృతం తయారు చేయించి రైతులకు వివరించడం జరిగింది, కార్యక్రమంలో ఏఈఓ ఓబయ్య, ఏపిసిఎన్ఫ్ స్టాఫ్ ఓబులేసు, విజయ్ భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

# ఇంటికో వ్యాపారవేత్తను తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం

### పులివెందుల టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి డిఆర్‌డిప పీడి రాజ్యలక్ష్మి

**పులివెందుల మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో ప్రతి ఇంటికి ఒక వ్యాపారవేతను అభివృద్ధి చేయడమే ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ముందున్న లక్ష్యమని పులివెందుల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బీటెక్‌రవి, డిఆర్డిఏ పిడి రాజ్యలక్ష్మి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్వాక్రా సంఘాలను మొదలుపెట్టి ఇప్పటికి 25 సంవత్సరాలు పూర్తి కావస్తోందని ఈ సందర్భంగా డ్వాక్రా సంఘాలలో అభివృద్ధి చెందిన వ్యాపారవేత్తలను ప్రోత్సహించడమే లక్ష్యమన్నారు .అంతేకాకుండా ప్రతి ఇంటిలోనూ ఒక వ్యాపారవేత్త ఉండేలా ప్రభుత్వం అడుగులు వేస్తోందని అందుకు తగ్గ ఆర్థిక సహాయాన్ని బ్యాంకుల నుంచి అందించేందుకు తగిన సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ప్రతి ఒక్కరు కూడా వారి కోరిక మేరకు వ్యాపారవేత్తగా ఎదగడం కోసం బ్యాంకు ద్వారా లోన్ తీసుకొని అభివృద్ధి చెందాలన్నారు ప్రతి ఇంటిలో ఒక వ్యాపారవేత్తా ఉండటం వల్ల ఇంటి అభివృద్ధితో పాటు రాష్ట్రం కూడా ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందన్నారు. తద్వారా సంపన్న కుటుంబాలు ఏర్పడతాయని మనుషుల జీవన ప్రమాణాలు కూడా మెరుగుపడతాయి అన్నారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు టెలి కాన్ఫరెన్స్ ద్వారా ఇంటికొక వ్యాపారవేత్తను తయారుచేయడమే ప్రభుత్వ లక్ష్యమని



ఉద్దేశిస్తూ ప్రజలతో మాట్లాడినటువంటి వీడియోను డ్వాక్రా సంఘాల మహిళలకు వివరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఆర్డిఓ చిన్నయ్య సిసిఎం నాగలక్ష్మి ,తెలుగుదేశం పార్టీ నాయకులు పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి వెంకటరామిరెడ్డి సంజీవరెడ్డి మార్కెట్ యార్డ్ చైర్మన్,అమర్నాథ్ యాదవ్, పులివెందుల టిడిపి పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా, డైరెక్టర్ ప్రసాద్‌రెడ్డి, అధికారులు డ్వాక్రా సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ పంపిణీ అక్రమాలపై చర్యలకు వినతి

**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందల నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో రేషన్ కంపెనీలో అక్రమాలు జరుగుతున్నాయని మంగళవారం వైఎస్ఆర్సిపి నాయకులు మంగళవారం ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఇన్‌ఛార్జి వైస్ మనోహర్‌రెడ్డి, చైర్మన్ వరప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సరఫరాను నిర్వీర్యం చేసిందన్నారు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఇంటింటికి వెళ్లి రేషన్ పంపిణీ చేసేదన్నారు. అంతేకాక వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వంలో 15 రోజులు పాటు రేషన్ పంపిణీ చేసేవారన్నారు. ఇలా పంపిణీ చేయడం వల్ల ప్రజలు ఎవరు ఇబ్బందులు పడేవారు కాదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు మూడు రోజులు పాటు రేషన్ పంపిణీ చేయడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. తూకాల్లో కూడా రెండు మూడు కేజీలు తక్కువగా బియ్యం ఇస్తున్నారన్నారు. అనేక చోట్ల డీలర్లు రేషన్ ఇతర ప్రాంతాలకు అక్రమంగా తరలిస్తున్నారు. వీటి గురించి అధికారులకు తెలిసినా చూసి చూడనట్లు వివరిస్తున్నారు. పేదలు కూలీలు పనులకు వెళ్లకుండా క్యూలో నిలబడి రేషన్ దొరకక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు అలాగే వృద్ధులు మహిళలు, దివ్యాంగులు పరిస్థితిని ఎదుర్కొంటున్నారన్నారు.



ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్నారు. ప్రజలు రేషన్ సక్రమంగా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ చిన్నప్ప పులివెందుల పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి పులివెందుల మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫీజ్ పట్టణ ఉపాధ్యక్షుడు పార్లపల్లి కిషోర్ కో ఆప్షన్ మెం బర్ చంద్రమౌళి కౌన్సిలర్లు కోడి రమణ భార్గవి మల్లీ ప్రసన్న లక్ష్మి రాజశేఖర్ రసూల్ కుల్లాయమ్మ ఖాదర్ కృష్ణమూర్తి సూరి కోళ్ల భాస్కర్ కనక బ్యాటరీ ప్రసాద్ రవి చంద్రమౌళి గంగరాజు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అధిక లోడుతో వెళ్తున్న ట్రిప్పర్లను ఆపి రోడ్డు మరమ్మత్తులను చేయండి

### శ్రీరాముపేట, చిన్నగులువలూరు గ్రామ ప్రజలు

**చాపాడు మేజర్‌న్యూస్ :** అక్కడి రోడ్లు అన్నీ గుల్ల గుల్ల అవుతున్నాయి.. అంతేకాదు ప్రమాదాలు కూడా పెరుగుతున్నాయని. అందుకు కారణం ఇపరీతమైన లోడుతో వెళ్తున్న తిప్పర్లు, ఇంత జరుగుతోన్న అధికారులు మాత్రం అటువైపు చూడడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. దెబ్బతింటున్న రోడ్లను జనం అడ్డుకున్న పట్టించుకొనే నాథుడు లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్న గ్రామాల రైతులు. చాపాడు మండలాల్లోని అల్లాడుపల్లి నుంచి నిత్యం వందల సంఖ్యలో ట్రిప్పర్లు గ్రీన్ ఫీల్డ్ హైవేకు అధిక లోడుతో మట్టి రవాణా సాగుతుందని. నిబంధనలు పాటించకపోవడంతో రహదారులు దెబ్బతింటున్నట్లు స్పష్టమవుతుందన్నారు. రోడ్డు రవాణా శాఖ నిబంధనలు ప్రకారం మార్గంలో 21 టన్నుల వరకు మాత్రమే రవాణా చేపట్టాలని సంబంధిత అధికారులు చెబుతున్నారు. ఒక్కో లారీలో 30 నుండి 40 టన్నులు బరువు ఉంటుందని దానివలన మొత్తం రోడ్డు దెబ్బతింటుందన్నారు.. టిప్పర్లో 30 టన్నులకు పైబడి కంకర తరలిస్తున్నారని .గ్రామీణ మార్గాల మీదగా కంకర, మట్టి తరలింపు వల్ల రోడ్లు పాడైపోతున్న విషయంగా స్థానికులు అడ్డుకునే ప్రయత్నం చేసిన ఫలితం



లేక పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు .బీటీ రోడ్లను నిర్మించి 6నెలలు కూడా గడవకుండానే దెబ్బతింటున్నాయని సంబంధిత శాఖల అధికారులకు పలుమార్లు లేఖలు రాసిన పట్టించుకోవడం లేదని ఇప్పటికైనా అధికారులు స్పందించి మా రోడ్డుకు మరమ్మతులు చేయవలసిందిగా ప్రజలు కోరుచున్నారు.

# గ్రామాల్లో మొరాయిస్తున్న బీఎస్ఎన్ఎల్ సేవలు..??

**తొండూరు మేజర్‌న్యూస్ :** గత కొద్దిరోజులుగా బీఎస్ఎన్ఎల్ సెల్‌వన్ సేవలు మోరాయిస్తుండటంతో వినియోగదారులు అవస్థలుపడుతున్నారు. ఈ విషయాలపై స్థానిక టెలికాం శాఖ అధికారుల వద్ద ఫిర్యాదు చేసిన స్పందన ఉండటం లేదని వినియోగదారులు వాపోతున్నారు. బిఎస్ఎన్ఎల్ సేవలు..ఫలితాల అనంతరం బాగా మొరాయిస్తున్నాయని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కొందరు ఏకంగా బిఎస్ఎన్ఎల్ నుంచి ఇతర సేవలు వైపు దృష్టి పెట్టడం జరుగుతోంది. ప్రస్తుతం జియో,ఎయిర్టెల్ తదితర ప్రైవేట్ సంస్థలు నెట్ చార్జీలు విపరీతంగా పెంచడంతో బిఎస్ఎన్ఎల్ బెటర్ అని చర్చ జరుగుతుండగా




అగడూరు గ్రామంలో గత రెండు నెలలుగా సెల్ టవర్ పని చేయడంలేదు. గ్రామంలో ఏర్పాటు చేసిన సెల్ వన్‌టవర్లు చినుకుపడ్డ..విద్యుత్ సరఫరా ఆగిపోతే..ఆయా పరిసరాల్లో సెల్ సేవలు దూరమవుతున్నాయి. కొందరు బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులు ప్రైవేటునెట్ సంస్థలు అండగా నిలుస్తున్నారని, బిఎస్ఎన్ఎల్ సంస్థ, కరెంటు పోయిన సమయంలో జనరేటర్ ఆన్ చేయకుండా వ్యవహరించడం గమనార్హం. ఈ విషయాలపై జిల్లా అధికారులు,ఇతర అధికారులు చర్యలు తీసుకోని సెల్ వన్ సేవలు మెరుగుపరచాలని,పరిస్థితి ఇలాగే కొనసాగితే.. బిఎస్ఎన్ఎల్ సేవల మనుగడ ప్రమాదంగా మారిందని,వినియోగదారులు అభిప్రాయపడుతున్నారు.అలాగే గ్రామీణ ప్రాంతాలలో ఎక్కువ సేవలే వినియోగించుకొనేవారు కానీ ప్రవేట్ సంస్థలు వచ్చినప్పటి నుంచి సేవలు పూర్తిగా కనుమరుగయ్యే ప్రమాదం ఉందని ప్రజలు చర్చించుకుంటున్నారు.

# ఒంగోలులో 15,16 తేదీల్లో మున్సిపల్ ఫెడరేషన్ రాష్ట్ర మహాసభలు..!

### రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి

### యూనియన్ జిల్లా అధ్యక్షుడు కె.నాగేంద్రబాబు

**బద్వేల్ మేజర్‌న్యూస్ :** ఒంగోలులో 15,16 తేదీలలో మున్సిపల్ ఫెడరేషన్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని యూనియన్ జిల్లా అధ్యక్షుడు కె.నాగేంద్రబాబు కోరారు. బద్వేలు మున్సిపల్ వర్కర్స్‌ఏ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక పాత మున్సిపల్ కార్యాలయం వద్ద కార్మికులతో గేట్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నాగేంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు,నగర పంచాయతీలలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న ఉద్యోగ కార్మికుల హక్కుల సాధనకై, సమస్యల పరిష్కారానికై నిరంతరం పాలక ప్రభుత్వాలపై కార్మికుల పక్షాన రాజీలేని సమరశీల పోరాటాలు నిర్వహించి సత్ఫలితాలు సాధించడంలో ఏపీమున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్రంలో అగ్రభాగాన ఉండి ఉద్యోగ- కార్మికుల మన్ననలు పొందుతున్న సంఘం 15వ రాష్ట్ర మహాసభలు నవంబర్15,16 తేదీలలో జరుగుతున్నాయని గడిచిన రెండు



సంవత్సరాల కాలంలో నిర్వహించిన ఆందోళన పోరాటాలను సమీక్షించి రాష్ట్రవ్యాప్తంగా వేతనాల పెంపుకై 12వ పిఆర్సి సాధన, కార్మిక చట్టాల మార్పు, పనిగంటల పెంపు, వర్క్ అవుట్సోర్సింగ్ విధానం, చనిపోయిన మరియు పదవీ విరమణ పొందిన కార్మికుల బిడ్డలకి ఉద్యోగాల కల్పన, సమ్మె కాలపు ఒప్పందాల జీవోల జారీకై, కోవిడి-19 అదనపు, క్లప్ కార్మికులకు ఉద్యోగభద్రత, సిబ్బందిపెంపు అంశాలపై చర్చించి తీర్మానాలు చేసి భవిష్యత్ ఆందోళన పోరాటాలకు మహాసభలు వేదిక కాబోతున్నాయన్నారు. యూనియన్ పట్టణ అధ్యక్షుడు నాగరపు సత్యరాజు, కార్యనిర్వాహక అధ్యక్షుడు దియ్యాల హరి, ఉపాధ్యక్షురాలు దియ్యాల దేవమ్మ,కార్యదర్శి పులి శ్యామ్ ప్రవీణ్ కార్మికులు చిన్న రాజుబాబు పాల్గొన్నారు.

# 12న వైయస్ఆర్సీపీ ర్యాలీని విజయవంతం చేయండి



**పులివెందుల మేజర్‌న్యూస్:** మెడికల్ కాలేజీలను కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయడంపై నిరసనగా వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు ఈనెల 12న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో నిర్వహించనున్న వైఎస్సార్ సీపీ ప్రజా ఉద్యమం కార్యక్రమాలు విజయవంతం చేయాలని బి వి ఎస్ ఆర్ ట్రాన్స్పోర్ట్ అధినేత వైఎస్ఆర్సిపి నాయకుడు బివి సుబ్బారెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కాలేజీల నిర్వహణను ప్రభుత్వమే చూసుకోవాలని, వాటిని ప్రైవేటీకరణ చేస్తే పేదలకు మెరుగైన వైద్యం దూరమవుతుందని, గత కొన్ని రోజులుగా మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పులివెందుల నియోజకవర్గ వ్యాప్తంగా చేపట్టిన సంతకాల సేకరణ కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని స్వచ్ఛందంగా తమ మద్దతు తెలిపినట్లు తెలిపారని, నిరసన ర్యాలీకి స్వచ్ఛందంగా నాయకులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని బివి సుబ్బారెడ్డి పిలుపునిచ్చారు.

# మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన టిడిపి మండల కన్వీనర్ ఎస్.పి.జి.ఆర్



**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** వెల్లటూరు జిల్లా పరిషత్ హై స్కూల్ నందు మంగళవారం మధ్యాహ్నం డొక్కా. సీతమ్మ మధ్యాహ్నం భోజన పరిశీలనలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎస్ పి జి ఆర్ పాల్గొని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులతో కలిసి మంగళవారం రోజు (మెనూ లోని పులగం, అన్నం, చట్నీ, (గుడ్డు, మజ్జిగ) భోజనం చేయటం విశేషం. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయునితో కలిసి పాఠశాల పరిసరాలను పరిశీలించారు. పాఠశాల వాతావరణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

# డిగ్రీ కళాశాలలో మౌలానా ఆజాద్ జయంతి



**వేంపల్లె మేజర్‌న్యూస్:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఆ కళాశాల చరిత్ర, తెలుగు శాఖల ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రిన్సిపాల్ ఎస్.నాగేంద్ర మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జాతీయ ఉద్యమ నేతల నిస్వార్థ సేవలను నిరంతరం గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే చరిత్ర విభాగధిపతి డా.బాలగొండ గంగాధర్ మాట్లాడుతూ మౌలానా స్వాతంత్ర్య ఉద్యమ సేవలు, స్వతంత్ర భారత నిర్మాణానికి చేసిన సేవలను రెండు రకాలుగా విభజించి గుర్తించవచ్చన్నారు. ఆయన విద్యాశాఖ మంత్రిగా ప్రఖ్యాత ఐఐటిలు, యూజీసీ స్థాపనకు కృషి చేశారన్నారు. తెలుగు శాఖ డా.నాగలక్ష్మిదేవి మాట్లాడుతూ దేశభక్తి విద్యార్థుల్లో రావడానికి మౌలానా వంటి మహనీయులని తెలుసుకోవాల్సిన ఆవస్యకతపై వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా.మాధవరావు, షఫివుద్దీన్, రాజారెడ్డి, డా.మల్లేశ్వరమ్మ, వినోద్ పాల్గొన్నారు.

# అందుబాటులో లేని అధికారులు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణంలోని రింగ్ రోడ్డు సమీపంలోని నాక్ బిల్డింగ్ లో ఉన్న సహాయ కార్మిక అధికారి కార్యాలయంలో అధికారులు ఎవరు అందుబాటు లేరు. కార్యాలయంలో ఇద్దరు అధికారులు ఒక సిబ్బంది ఉన్నప్పటికీ మంగళవారం ఎవరు లేకపోవడంతో కార్యాలయానికి తాళాలు వేశారు. దీంతో వివిధ పనులు నిమిత్తం కార్యాలయానికి వచ్చిన వారు కార్యాలయానికి తాళాలు వేసి ఉంచడంతో వెనుతిరిగి వెళ్ళిపోయారు. అంతేగాక కార్యాలయంలో అధికారులు ఎప్పుడూ కూడా అందుబాటులో ఉండడం లేదని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు స్పందించి సహాయ కార్మిక అధికారి కార్యాలయంలో అధికారులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు

# ఢిల్లీలో పేలుళ్ళు జరగడం అత్యంత విచారకరం

## మైనార్టీలకు ద్రోహం చేస్తున్న చంద్రబాబు
## మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ బాషా




కడప టౌన్, మేజర్‌న్యూస్ : కడప నగరంలోని మాజీ డిప్యూటీ సీఎం నివాస కార్యాలయం నందు మాజీ డిప్యూటీ సీఎం, పిఏసి సభ్యులు అంజాద్ భాష విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ... ఢిల్లీలో మెట్రోస్టేషన్ వద్ద పేలుళ్ళు బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. పేలుళ్ల వెనుక ఉన్న వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

మౌలానా అబ్దుల్ కలాం మహాత్మ గాంధీతో కలిసి పోరాటం చేశారు. నెహ్రు కాబినెట్‌లో రెండు సార్లు విద్యా శాఖ మంత్రిగా పనిచేసారు.అలాంటి మహోన్నతమైన వ్యక్తి జయంతి ఉత్సవాలను జాతీయ విద్యా దినోత్సవంగా ప్రకటించడం జరిగిందన్నారు.వైఎస్ హయాంలో మైనారిటీల సంక్షేమ దినోత్సవంగా ప్రకటించి ఉత్సవాలను జరుపుకున్నారు. కూటమి అధికారంలోకి వచ్చి 18 నెలల కాలంలో మైనారిటీలకు ఏమి చేసారని ప్రశ్నించారు. మైనారిటీ సంక్షేమ దినోత్సవం జరుపుకునే హక్కు కూడా చంద్రబాబుకు లేదు.

చంద్రబాబు, పవన్ మేనిపెస్టో తెచ్చారు. ముస్లిం మైనారిటీలకు 50ఏళ్ళకే పెన్షన్ ఇస్తామని ప్రకటించి 18నెలలు కావస్తున్నా ఒక్కరికైనా అమలు చేశారా అని నిలదీశారు. అమలు చెయ్యలేనప్పుడు ఎందుకు హామీ ఇవ్వాలి. మైనార్టీలకు చంద్రబాబు ద్రోహం చేశారు. ఈద్గాలకు కాబరస్థాన్‌లకు స్థలాలను ఇస్తామని ప్రకటించినా ఒక్క సెంట్ స్థలం ఇచ్చారా. ఇది మోసం కాదా అన్నారు.అమరావతిలో హజ్ హౌస్ నిర్మిస్తామని హామీ ఇచ్చి నిర్మించకపోవడం మోసం కాదా..అన్నారు. మైనార్టీలకు ఒక్క సంక్షేమ పథకమైనా అమలు చేశారా. మైనారిటీలకు నయవంచన మోసం చేసిన చంద్రబాబు ను నిలదీయాలన్నారు. 16నెలలుగా గౌరవ వేతనం కోసం మౌజమ్ ఇమామ్ లు ఎదురు చూస్తున్నారన్నారు. మైనారిటీలను ఓటుబ్యాంకుగా చూస్తున్నారు.మైనారిటీ శాఖ మంత్రి భూస్వామి, జమిందర్ అందుకే ఆయన మైనార్టీల కష్టాలు పట్టవన్నారు. మేనిఫెస్టోలో హామీలు ఇచ్చి అమలు చేయలేకపోయిన చంద్రబాబుకు విద్యా, మైనార్టీ సంక్షేమ దినోత్సవం జరుపుకునే హక్కు లేదన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇప్పుడు కొత్తగా సనాతన ధర్మాన్ని భుజంపై వేసుకున్నారు. ఇప్పటికైనా మైనార్టీ శాఖ మంత్రి స్పందించి ఇచ్చిన హామీలు అమలు చేసేలా చర్యలు తీసుకోవాలి. కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ ప్రధాన కార్యదర్శి అలీ అక్బర్, రాష్ట్ర మైనార్టీ అధికార ప్రతినిధి చాక్లెట్ గౌస్, రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి షఫీ, నగర మైనారిటీ అధ్యక్షుడు కార్పొరేటర్ మహమ్మద్ షఫీ, రాష్ట్ర వాణిజ్య కార్యదర్శి రాయల్ బాబు,కార్పొరేటర్లు అజ్మతుల్లా, డిష్ జిలాన్, నగర కార్యదర్శి మాస్టర్ అహ్మద్, నాయకులు అబ్దుల్ సుభాన్, చాన్ అలీ, సలీం సాహెబ్, అక్బర్ అలీ, అబ్దుల్లా, మౌలాలి, నరసింహ కుమార్ పాల్గొన్నారు.

# భవన నిర్మాణ అనుమతులు సులభతరం చేసేందుకే నిబంధనలు..!

## మునిసిపల్ కమిషనర్ నరసింహారెడ్డి



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భవన నిర్మాణ అనుమతులు సులభతరం చేయు నిమిత్తం సెట్ బ్యాక్ మరియు బిల్డింగ్ రూల్స్ సరళీకృతం చేసియున్నారుఅని మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు తేది 30/08/2025 తర్వాత చేపట్టినటువంటి అక్రమ నిర్మాణాలు మరియు అనుమతించిన ప్లాన్ కి వ్యతిరేకంగా మార్పులు చేపట్టినటువంటి నిర్మాణాలపై కఠినమైన చర్యలు తీసుకోవలసినదిగా ఉత్తర్వులు జారీ ప్రకారంRoc No:3014209/M2/2025 తేది 27/10/2025 ఉత్తర్వులు జారీ చేసియున్నారు కాబట్టి మున్సిపాలిటీ పరిధిలోని నిర్మాణదారులు మున్సిపాలిటీ నిర్ణయించిన ప్లాను ప్రకారమే నాకు చేపట్టా లని అన్నారు.సదరు ఆదేశాల మేరకు బద్వేల్ పురపాలక సంఘ పరిధిలోని నెల్లూరు రోడ్డు మెయిన్ రోడ్డు లో నిర్మించినటువంటి కట్టడం పైన డీవియేటెడ్ పోర్షన్‌ను తొలగించడం అయినది అని మున్సిపాలిటీ పరిధిలోఎవరైనా అనుమతి లేకుండా నిర్మాణాలు చేపట్టిన లేదా అనుమతి పొందిన ప్లాన్ డీవియేట్ చేసి నిర్మించిన సదరు నిర్మాణాలకు ఎటువంటి హెచ్చరికలు లేకుండా తొలగించబడునుఅని ఆయన తెలిపారు.వారి వారి పరిధిలోని అక్రమ నిర్మాణాలు లేదా అనుమతి పొంది డీవియట్ చేయబడిన నిర్మాణాలపై సదరు సిబ్బంది పై కఠిన చర్యలు తీసుకోబడును మున్సిపల్ కమిషనర్ హెచ్చరించారు..

# విద్యుత్ బకాయిలు చెల్లించి సంస్థ అభివృద్ధికి సహకరించండి

## విద్యుత్ శాఖ ఏఈ రాజ్ కుమార్

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని విద్యుత్ శాఖకు బకాయిలు ఉన్నవారు వెంటనే చెల్లించి విద్యుత్ సంస్థకు తోడ్పడండి అని మండల విద్యుత్ శాఖ ఏఈ రాజ్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన దువ్వూరులో మాట్లాడుతూ దువ్వూరు మండలంలో నేడు బుధవారం ఉదయం 8గంటలకు నీలాపురం ఎస్సీ,ఎస్టీ కాలనీల లో 9:30 గంటలకు బాలయపల్లె ఎస్సీ కాలనీ 11:00గంటలకు మదిరేపల్లి ఎస్సీ కాలనీ మరియు 12:30 గంటలకు సి.ఎస్ పల్లి ఎస్సీ కాలనీలలో విద్యుత్ ఛార్జీల వసూలు కొరకు , మండల స్థాయి సిబ్బంది హాజరు అవుతూ ఉన్నారు. ఈ కాలనీలలో విద్యుత్ డిపార్ట్మెంట్ కు నిబంధనల ప్రకారము చెల్లించవలసిన ఛార్జీలు చాలా కాలం క్రితం నుండి చెల్లించకుండా ఉన్నందున లక్షల రూపాయలు బకాయిలు ఉన్నాయి. అన్ని ఎస్సీ ఎస్టీ కాలనీల ప్రజలకు ప్రభుత్వము వారు కల్పించిన ఉచిత విద్యుత్ అనే సౌలభ్యం ఖచ్చితంగా అమలుపరుస్తూ ఉన్నాము. నిబంధనలు దాటి విద్యుత్ వాడిన వారి నుండి వసూలు చేసే బాధ్యత మా సిబ్బంది మీద ఉంటుంది. కనుక ప్రజలు , నాయకులు గమనించి, సహకరించి బకాయిలు వెంటనే చెల్లించాలని తెలిపారు.

# బాంబు పేలుడు ఘటన మనసును కలచివేసింది

## ప్రొద్దుటూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాషా



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ఢిల్లీలో జరిగిన బాంబు పేలుడు దేశ ప్రజల మనసును కలచి వేసిందని ప్రొద్దుటూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాషా తెలిపారు. మంగళవారం ఆయన ఈ విషయమై మాట్లాడుతూ ఢిల్లీ పేలుళ్ల ఘటనలో నిరపరాధుల ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమన్నారు. ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు సానుభూతి తెలియజేశారు. గాయపడిన వారుత్వరగా కోలుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు. ఇలాంటి విషాదాలు మళ్లీ పునరావృతం కాకూడదని దేవుని ప్రార్థిస్తున్నానన్నారు. ?దేశంలో శాంతి, సౌభ్రాతృత్వం నిలవాలని మనమందరం కోరుకోవాలని, భద్రతా వ్యవస్థను మరింత బలోపేతం చేయడం అవసరం అని వివరించారు. ప్రతి మనిషి ప్రాణం అమూల్యం అని,దాన్ని కాపాడటం మన అందరి బాధ్యత అన్నారు. ప్రేమ, శాంతి, ఐక్యతే మన దేశ బలం అని స్పష్టం చేశారు.

# కోటి సంతకాల సేకరణలో వైసీపీ నాయకులు



**కలసపాడు మేజర్‌న్యూస్ :** కలసపాడు మండలం తెల్లపాడు పంచాయతీ నందు మంగళవారం ప్రస్తుత కూటమి ప్రభుత్వము కొత్త మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ వైసిపి పార్టీ చేపట్టిన "కోటి సంతకాల సేకరణ కార్యక్రమం" డిసి గోవిందరెడ్డి "ఎమ్మెల్సీ , "బద్వేల్ ఎమ్మెల్యే సుధా సూచనల మేరకు మండల అధ్యక్షులు సగిలి సుదర్శన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు అంకన్న గురివి రెడ్డి, పెద్దిరెడ్డి పురుషోత్తం రెడ్డి, ఉపమండల అధ్యక్షుడు అన్నారెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, తెల్లపాడు గ్రామపంచాయతీ వైసిపి నాయకులు కార్యకర్తలు బొంత సుబ్బయ్య. బాలయ్య కొవ్వూరు పుల్లయ్య. రఘురామిరెడ్డి. రామిరెడ్డి. రవి. మహేంద్ర. ఈశ్వర్‌రెడ్డి, బ్రహ్మానంద రెడ్డి. రమేష్, రామయ్య, నారాయణ. పి.ఓబులేసు. జయన్న. తప్పెటనాగయ్య.ఓబులేసు. రాజేంద్ర లూర్దయ.దేవ సహాయం. శిఖమని. బాల ఓబులేసు. కొత్త నరసింహులు కొండపేట సిద్దయ్య నాయకులు మహిళలు పాల్గొన్నారు..

## 6వ రోజు కొనసాగిన రిలే నిరాహార దీక్షలు




ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: ప్రొద్దుటూరు మునిసిపల్ ఎగ్సిబిషన్ కు సంబంధించి తెలుగుదేశం పార్టీ కి చెందిన గూత్తేదారుడు సుమారు 1 కోటి రూపాయలు ఎగవేసిన నేపథ్యంలో, తిరిగి ఆ డబ్బును మునిసిపల్ ఖజానాకు చెల్లించేవరకు చేస్తున్న దీక్షల్లో భాగంగా మంగళవారం 6వ రోజు వై.యస్.ఆర్.సి.పి కి చెందిన స్టేట్ కార్పొరేషన్ల మాజీ డైరెక్టర్లు ఉప్పర మురళి, తుపాకుల వెంకట రమణ, చౌడం రవిచంద్ర ఆధ్వర్యంలో మునిసిపల్ కార్యాలయం ఎదుట నిరాహార దీక్షలు నిర్వహించారు. దీక్షికు సంఘీభావంగా వై.యస్.ఆర్.సి.పి కి చెందిన పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైద్య విద్య ప్రైవేటీకరణను సంతకాలతో ఆపేద్దాం

### మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ : వైద్య విద్య ప్రవేటీకరణను సంతకాల తో ఆపేద్దామని మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ప్రజలకు తెలిపారు. వై.యస్.ఆర్.సి.పి అధ్యక్షులు వై.యస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మెడికల్ కాలేజ్ ల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న కోటి సంతకాల సేకరణలో భాగంగా మంగళవారం 11వ వార్డులో మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి ఇంటింటికి పర్యటించి మెడికల్ కాలేజ్ లు ప్రైవేటీకారణ చేస్తే వచ్చే నష్టాల గురించి ప్రజలకు వివరిస్తూ సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలోని పేద, మధ్య తరగతి విద్యార్థుల డాక్టర్ కల నెరవేర్చేందుకు 17 మెడికల్ కాలేజీలను మంజూరు చేసి, 5 కాలేజీలను దాదాపు పూర్తి చేసి, మిగిలిన వాటిని కూడా నిర్మాణ దశకు తెచ్చారని, కానీ కూటమి ప్రభుత్వం వాటిని పిపిపి పేరుతో ప్రవేట్ పరం చేస్తూ విద్యార్థులకు వైద్య విద్య ను దూరం చేస్తోందని విమర్శించారు. కావున దీనిని ఆపడం కోసం కోటి సంతకాల కార్యక్రమం జగన్ ప్రవేశపెట్టారని తెలిపారు. ప్రజలు సంతకాల తో పిపిపి ని వ్యతిరేకించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆ వార్డు వై.యస్.ఆర్.సి.పి ఇంచార్జ్ కసిరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి గారు మరియు మున్సిపల్ కౌన్సిలర్లు మహిళా నాయకురాల్లు పాల్గొన్నారు.

## విత్తనశుద్ధితో శనగ పంటలో అధిక దిగుబడులు

### మండల వ్యవసాయ అధికారి సరస్వతి




కమలాపురం మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని ఎర్రగుడిపాడు మరియు పందిల్లపల్లి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించిన మండల వ్యవసాయ అధికారి ఎం సరస్వతి. ఈ కార్యక్రమంలో భాగంగా శనగ పంట వేసే రైతులు తప్పనిసరిగా విత్తన శుద్ధి పాటించాలని తెలిపారు. టేబుకెనజల్ ఒక గ్రాము ఒక కేజీ విత్తనానికి లేదా విటా వా క్స్ పవర్ 1.5 గ్రాములు ఒక ఒక కేజీ విత్తనానికి పట్టించాలని తెలియజేశారు. విత్తన శుద్ధి ద్వారా తెగుళ్లు శిలీంద్రాలు మొదటి దశలోనే నాశనం అవుతాయని విత్తనాలను ఎక్కువ కాలం నిలువ ఉంచొచ్చని భూమిలో మందు చల్లాల్సిన అవసరం తగ్గుతుందని తెలియజేశారు. రైతులకు అందుబాటులో జిప్సము ఉందని కావలసిన రైతులు రైతు సేవ కేంద్ర సిబ్బందిని సంప్రదించాలని తెలిపారు. పి ఎం డి ఎస్ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని కావలసిన రైతులు ప్రకృతి వ్యవసాయ సిబ్బందిని సంప్రదించ వచ్చని తెలిపారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా విత్తన శుద్ధిని, అనగా బీజామృతం తయారీని డెమో ద్వారా రైతులకు వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది నిహారిక,జమాలమ్మ, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సోనీ మరియు రైతులు పాల్గొన్నారు

## నియోజకవర్గ హామీల అమలుకు నిధులు మంజూరు చేయాలని వినతి

### సీఎంను కోరిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్



మైదుకూరు మేజర్‌న్యూస్ : మైదుకూరు మున్సిపాలిటీ పర్యటన సమయంలో చంద్రబాబు నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు నిధులు వెంటనే విడుదల అయ్యేలా తగిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రిని కలిసి ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ కోరారు. ఈ సందర్భంగా ఇటీవల బ్రహ్మంగారిమఠం నందు చేపట్టిన బోగస్ ఆన్లైన్ భూముల గుర్తింపు కార్యక్రమం గురించి ఆయనకు వివరించటం జరిగిందని బోగస్ ఆన్లైన్ భూములను వెనక్కి తీసుకొని బ్రహ్మంగారిమఠం మండలానికి అసైన్మెంట్ కమిటీని ఏర్పాటు చేయుటకు ప్రత్యేక అనుమతి ఇవ్వాలని ముఖ్యమంత్రిని కోరగా సానుకూలంగా స్పందించడం జరిగిందన్నారు. అలాగే ఆభూమిని భూమిలేని నిరుపేదలకు పంచాలనే నిర్ణయానికి ఎమ్మెల్యే కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారన్నారు. మైదుకూరు నియోజకవర్గ ప్రజలు ఇరుకారు పంట పండించేందుకు వీలుగా, అలగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కి మరమ్మత్తు పనులు చేయుటకు నిధులు మంజూరు చేయవలసినదిగా శ్రీ నారా చంద్ర బాబు నాయుడును కోరగా తక్షణమే సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వటం జరిగిందన్నారు. వనిపెంట బాలికల గురుకులం స్కూల్ నందు చుట్టూ ప్రక్కల గ్రామాల విద్యార్థినులకు ఉన్నత విద్య అభ్యసించేందుకు వీలుగా బాలికల జూనియర్ కళాశాల ఏర్పాటుకు భవనం అందుబాటులో ఉందని, కేవలం కళాశాల నిర్వహణకు అనుమతులు, కల్పించవలసినదిగా కోరటం జరిగిందన్నారు. అలాగే మైదుకూరు నియోజకవర్గం నందు 5 మండలాలు ఉండగా 3 రెవిన్యూ డివిజన్ల పరిధిలో ఉండటం వలన ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, అన్నిమండలాలు ఓకే రెవిన్యూ డివిజన్ పరిధిలోకి వచ్చేలా ఉన్నతాధికారులకు ఆదేశించాలని కోరారు.

## బాలికల భవిష్యత్..దేశ భవిష్యత్తు

### సిడిపిఓ వి.సునీత




వేంపల్లె మేజర్‌న్యూస్: బాలికల భవిష్యత్తే, దేశ భవిష్యత్తు అని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ వి.సునీత అన్నారు. మంగళవారం స్థానిక 8వ సచివాలయంలో ఆడపిల్లలను రక్షించు, చదివించు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఆడపిల్లలు పుట్టినప్పటి నుంచి లోప పోషణ, బాల్య వివాహాలు, లైంగిక వేధింపులు, చదువు మధ్యలో డ్రాప్ ఔట్ సమస్యలతో కూలీలుగా, అనేక సమస్యలు ఎదుర్కొంటున్నట్లు వెల్లడించారు. దీంతో ఆడపిల్లల అభివృద్ధికి కుంటుపడుతుందన్నారు. బాలికల విద్యను, ఆడపిల్లలను కనేందుకు ప్రోత్సాహాన్ని ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. బాల్య వివాహ నిరోధక చట్టం, పిల్లలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం ద్వారా రక్షణ కల్పిస్తున్నట్లు వివరించారు. మిషన్ వాత్సల్య పథకం కింద అనాధలైన పిల్లలు చదువును కొనసాగించేందుకు నెలకు రూ.4 వేల చొప్పున స్కాలర్షిప్, మిషన్ శక్తి కింద వన్‌స్టాప్ సెంటర్, శక్తి సదన్ ను ఏర్పాటు చేసి ఆసరా కల్పిస్తోందన్నారు. తహసీల్దార్ హరినాధ్ రెడ్డి, జడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి పలు అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పిహెచ్సి డా.సుభాషిణి, ఎంఇఓ వెంకట్రామిరెడ్డి, ఏపిఎం వెంకటేశ్వర రావు, ఐసిడిఎస్ సూపర్వైజర్ డా.స్వర్ణలత, ఎంపిటిసి రహంతుల్లా ఖాన్ పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య విద్యాసంస్థల్లో విద్యార్థుల ఆత్మహత్యలను అరికట్టాలి : ఎస్ఎఫ్ఐ



కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ : విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న శ్రీ చైతన్య విద్యాసంస్థల క్రిమినల్ కేసు నమోదు చేసి, విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేయాలని మంగళవారం ఎస్ఎఫ్ఐ కడప నగర కమిటీ ఆధ్వర్యంలో డీఈఓ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించి %ఐజూూ% షంశుద్దీన్ గారికి వినతి పత్రం అందజేసిన ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ఎద్దు రాహుల్, వీరపోగు రవి. కడప జిల్లాలో శ్రీ చైతన్య విద్యాసంస్థలు పుట్టగొడుగు లాగా పెరుగుతూ చదువు పేరుతో వేల లక్షల రూపాయలు తల్లిదండ్రుల రక్తం పీడించేలాగా ఫీజులు వసూలు చేస్తూ చివరికి దూర ప్రాంతాల నుంచి చదువు కోసం వచ్చిన విద్యార్థులను చదువు పేరుతో ఎక్కువ మార్కులు రావాలని, ఒత్తిడి వల్ల విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోవడం జరుగుతుందని వారన్నారు. అదేవిధంగా శ్రీ చైతన్య విద్యాసంస్థల్లో ఎలాంటి అనుమతి లేకుండా హాస్టల్ నడిపిస్తూ విద్యార్థుల నుండి లక్షల రూపాయలు దోపిడీ చేస్తున్న జిల్లా మరియు రాష్ట్ర విద్యాశాఖ అధికారులు ఏమాత్రం చర్యలు తీసుకోకపోవడం పై మండిపడ్డారు. నిన్నటికి కడప నగరంలో 9వ తరగతి చదువుతున్న జస్వంతి అనే అమ్మాయి అనుమానాస్పదంగా మరణించిన ఇప్పటివరకు కూడా విద్యార్థులు తల్లిదండ్రులకు ఎలాంటి సమాధానం ఇవ్వకపోవడం దుర్మార్గమని, వారన్నారు. ఒక్క ఉన్నతాధికారులు కార్పొరేట్ విద్యా సంస్థలకు తొత్తుగా మారి వారిని కాపాడే విధంగా అనుసరించడం దుర్మార్గమని వారన్నారు. ఇప్పటికైనా జిల్లా మరియు రాష్ట్ర విద్యాశాఖ అధికారులు నిద్ర మత్తులో లేచి చైతన్య విద్యాసంస్థల జరుగుతున్న ఆత్మహత్యలు అరికట్టాలని, విద్యాసంస్థల గుర్తింపును రద్దు చేయాలని, మరణించిన విద్యార్థులకు నష్టపరహారం కల్పించాలని లేనిపక్షంలో జిల్లా మరియు రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నగర అధ్యక్షులు జాల సుమంత్, నగర ఉపాధ్యక్షులు నవీన్, సాయి, అఖిలేష్ పాల్గొన్నారు.

## 12న వైయస్ఆర్సీపీ ర్యాలీని విజయవంతం చెయ్యండి



పులివెందుల మేజర్‌న్యూస్: మెడికల్ కాలేజీలను కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయడంపై నిరసనగా వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్, జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు ఈనెల 12న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో నిర్వహించనున్న వైఎస్సార్ సీపీ ప్రజా ఉద్యమం కార్యక్రమాలు విజయవంతం చేయాలని పులివెందుల మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కాలేజీల నిర్వహణను ప్రభుత్వమే చూసుకోవాలని, వాటిని ప్రైవేటీకరణ చేస్తే పేదలకు మెరుగైన వైద్యం దూరమవుతుందని, గత కొన్ని రోజులుగా మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పులివెందుల నియోజకవర్గ వ్యాప్తంగా చేపట్టిన సంతకాల సేకరణ కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని స్వచ్ఛందంగా తమ మద్దతు తెలిపినట్లు తెలిపారని, నిరసన ర్యాలీకి స్వచ్ఛందంగా నాయకులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## గుర్తుతెలియని వ్యక్తి మృతి



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందారని ఆచూకీ తెలిసిన వారు ప్రభుత్వాసుపత్రిలో సంప్రదించాలని టూ టౌన్ సిఐ సదాశివయ్య తెలిపారు. ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా అపోలో ఫార్మసీ వద్ద ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి పేరు పుల్లారెడ్డి (70) శ్వాసకోశ అనారోగ్యము ఉండి ఉండవచ్చని, అపోలో ఫార్మసీ వద్ద సహజ మరణం చెందాడని వివరించారు. సదరు వ్యక్తికి సంబంధించి ఎవరికైనా సమాచారం తెలిస్తే అతని బంధువులకి సమాచారం ఇచ్చి గవర్నమెంట్ హాస్పటల్ కు వద్దకు రావాలని కోరారు.

## ప్రభుత్వ భూమి ఆక్రమణలను తొలగించాలి

### ఆర్డీఓకు అఖిలపక్ష కమిటీ నాయకుల విజ్ఞప్తి



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** వెనుకబడ్డ ప్రాంతాల అభివృద్ధి వేదిక అధ్యక్షులు నారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఏఐసిసి కోఆర్డినేటర్ ఎస్ఏ సత్తార్, బి.ఎస్.పి జిల్లా అధ్యక్షులు సగిలి గురప్ప, సీనియర్ జర్నలిస్టు అంజి, సిపిఎం మాజీ నగర కార్యదర్శి ప్రభాకర్ రెడ్డిలు అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో కడప ఆర్డీవో ను కలిశారు కడప నగరం, చిన్న చౌకు గ్రామ పొలం, సర్వే నెంబర్: 247/3, విస్తీర్ణం య.3.69 సెంట్లు ప్రభుత్వ భూమి, సర్వేనెం:440, విస్తీర్ణం య.74 సెంట్లు ప్రభుత్వ భూమిలోని ఆక్రమణలు తొలగించాలని వారు ఆర్డీఓ ను కోరారు.అలాగే చింతకొమ్మదిన్నె మండలం, మామిళ్ళ పల్లె గ్రామం, సర్వే నంబర్ 606, విస్తీర్ణం య.0.91 సెంట్లు కోట్ల రూపాయలు విలువ చేసే ప్రభుత్వ భూమిని కబ్జాదారుల నుండి కాపాడాలని ప్రభుత్వ అవసరాలకు వినియోగించాలని అలాగే అర్హులైన పేదలకు ఇండ్ల పట్టాలు మంజూరు చేయాలని కోరారు. ఆర్డీవో స్పందించి ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారి ఆక్రమణలను తొలగించడమే కాకుండా పోలీసు కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షిస్తామని తెలిపారు.

## కృత్రిమ మేథపై అవగాహన పెంచుకోవాలి



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని పోరుమామిళ్ల పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ శామ్యూల్ డేవిడ్ రాజ్ అధ్యక్షతన 'కృత్రిమ మేథ'పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పులివెందుల లయోలా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి. అమల రాజ్ హాజరై విద్యార్థులకు కృత్రిమ మేథ యొక్క ఆవశ్యకతను, అలాగే రాబోయే కాలంలో వివిధ రంగాలలో దానియొక్క ప్రాముఖ్యతను, దాని వలన కలిగే ప్రయోజనాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సిపి బ్రౌన్ తెలుగు సాహిత్యానికి చేసిన సేవలను గుర్తుచేసుకుంటూ వారిని కొనియాడుతూ అధ్యాపకులు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్ రావు మరియు అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలి

### అసాంఘిక కార్యకలాపాలపై గట్టి నిఘా ఏర్పాటు చేయండి
### సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పించండి
### జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్




**వేంపల్లె మేజర్‌న్యూస్:** విజిబుల్ పోలీసింగ్ ద్వారా గ్రామాల్లోని ప్రజలతో ముఖాముఖిగా మాట్లాడి వీరి సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేయాలని, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఆదేశించారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ రికార్డులను, పరిసరాలను పరిశీలించారు. పాత నేరస్తులు, సస్పెక్ట్ కార్యకలాపాలపై నిఘా ఉంచాలని, మట్కా, బెట్టింగ్, జూదం తదితర నేరాలు జరగకుండా గట్టిగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పెండింగ్ కేసులు త్వరితగతిన విచారణ జరిపి పరిష్కారించాలని, సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అలాగే గస్తీని ముమ్మరంగా నిర్వహించాలని, అనుమానస్పదంగా తిరిగే వారిని విచారించాలన్నారు. ఫిర్యాదుదారుల పట్ల మర్యాదగా ప్రవర్తించి, సమస్యని చట్టపరిధిలో న్యాయం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిఐ టి.నరసింహులు, సిబ్బంది పాల్గొన్నారు

## క్షేత్ర స్థాయి నుంచి బలమైన కార్యకర్తలే టిడిపి విజయానికి కారణం

### ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** క్షేత్ర స్థాయి నుంచి బలమైన కార్యకర్తలే టిడిపి విజయానికి కారణమని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక యర్రగుంట్ల జమ్మలమడుగు బైపాస్ రోడ్డు లోని భారత్ ఫంక్షన్ హాల్ నందు ప్రొద్దుటూరు, రాజుపాలెం మండలాల బూత్, క్లస్టర్, మండల కమిటీల ప్రమాణ స్వీకారం ఎమ్మెల్యే అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రం విధ్వంసం నుండి అభివృద్ధి వైపుకు పయనించడంలో కార్యకర్తలదే కీలక పాత్ర అన్నారు. టిడిపి 2019 ఓటమి నుంచి పుంజుకోవడంలో కార్యకర్తల కృషి ఎనలేనిదని కొనియాడారు. తాను ప్రజలకు అందుబాటులో వుండే మనిషినని తెలిపారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ నిరంతరం రాష్ట్ర అభివృద్ధి, పార్టీ సంక్షేమం కోసం పనిచేస్తున్నారని వివరించారు. ప్రొద్దుటూరులో పారిశ్రామికీకరణ, యువతను పరిశ్రమల ఏర్పాటు దిశగా ప్రోత్సహించేందుకు చౌడురు గ్రామంలో 70 ఎకరాల ప్రభుత్వ స్థలంలో ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటు చేశారని, రాష్ట్ర వ్యాప్తంగా కూడా సీఎం ఈ ఎంఎస్ఎంఈ పార్క్ లను ఏర్పాటు చేశారని వివరించారు. గత పాలకులు అప్పులు చేయడం, దోచుకోవడమే పరమావధిగా పనిచేస్తే ప్రజలు గుర్తించి వారికి ప్రతిపక్ష హోదా కూడా లేకుండా కూటమికి పట్టం కట్టారని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో లేని విధంగా దాదాపు 7 కోట్ల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందించానని తెలిపారు. పార్టీ అబ్జర్వర్ ప్రసాద్ రావు మాట్లాడుతూ టిడిపిలో ఒక ఒరవడి వుందని, ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్, రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఈ కమిటీల ప్రమాణ స్వీకారం పండుగలా నిర్వహిస్తున్నామని వివరించారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి మాట్లాడుతూ కార్యకర్తల కృషి తోనే టిడిపి 2024లో గెలిచి పూర్వ వైభవం సాధించిందని వివరించారు. క్షేత్ర స్థాయి నుంచి కార్యకర్తలు వుండటమే టిడిపి బలమన్నారు.

ప్రజా వేదిక కూల్చివేత అమర్ రాజ, కియా, లూలూ మాల్ ను తరిమివేసిన వైసీపీ పాలనలో రాష్ట్రం దివాలా తీసే స్థితిలో వుంటే ప్రస్తుత కూటమి ప్రభుత్వం గాడిలో పెట్టిందని తెలిపారు. ప్రస్తుత అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే టిడిపి తోనే సాధ్యమని వివరించారు. కాగా కార్యక్రమంలో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి ముందస్తు జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి రాఘవ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సురేష్ నాయుడు, టిడిపి పట్టణ అధ్యక్ష ప్రతిపాదితులు చల్లా రాజగోపాల్ యాదవ్, టౌన్ బ్యాంక్ ఛైర్మన్ బొగ్గుల సుబ్బారెడ్డి, వక్ఫ్ బోర్డు డైరెక్టర్ బేపారి జాకీర్ హుస్సేన్, కొత్తపల్లె సర్పంచి కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, లింగాపురం సొసైటీ ప్రెసిడెంట్ నాగమునిరెడ్డి, విశ్వబ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు, టిడిపి నాయకులు కామిశెట్టి బాబు, ఇ.వి.సుధాకర్ రెడ్డి, నల్లబోతుల నాగరాజు, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాలికల సంక్షేమం కోసం అందరూ కృషి చేయాలి : సిడిపిఓ శ్రీదేవి



**ఖాజీపేట, మేజర్‌న్యూస్:** బాలికల సంక్షేమాన్ని ప్రోత్సహించి వారికి అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని మైదుకూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ ఎస్. శ్రీదేవి అన్నారు.మంగళవారం ఖాజీపేట మండలం తుడుమల దిన్నె గ్రామంలోని మండల పరిషత్ పాఠశాల ప్రాంగణంలో ఆమె అధ్యక్షతన 'బేటీ బచావో%-%బేటీ పడావో' కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సిడిపిఓ శ్రీదేవి మాట్లాడుతూ, "భారతదేశంలో 1960 నుండి లింగ సమతుల్యత తగ్గింది. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 2015 జనవరి 22న హర్యానా రాష్ట్రంలోని పానిపట్ జిల్లాలో ఈ పథకాన్ని ప్రారంభించారు" అని తెలిపారు.ఈ పథకం ముఖ్య ఉద్దేశం లింగవివక్షత నిర్మూలన, బాలికల విద్యాభివృద్ధి, సామర్థ్యాన్ని పెంపొందించడం అని పేర్కొన్నారు. అనంతరం ఎంఈఓ స్వర్ణలత మాట్లాడుతూ, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి బాల్యవివాహాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. తల్లిదండ్రులు పిల్లలను చదువులో ప్రోత్సహించి వారికి తగిన సాయం అందించాలని సూచించారు.తహసీల్దార్ ఎం.వి. రమణమ్మ మాట్లాడుతూ, బాల్యవివాహాలు జరగక ముందే జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. బాలికలకు స్వేచ్ఛా వాతావరణం కల్పించి వారితో తల్లిదండ్రులు స్నేహపూర్వకంగా మెలగాలని సూచించారు.మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కె. మాధవి మాట్లాడుతూ, సెక్స్ రేషియో పెంపుకు కృషి చేయాలని, పిసిపి ఎన్ డిటి చట్టంపై ప్రజల్లో అవగాహన పెంచి భ్రూణహత్యలను నివారించాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్ఓ ఎం.వి. రమణమ్మ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్,ఎంఈఓ స్వర్ణలత, మెడికల్ ఆఫీసర్ మాధవి, సూపర్వైజర్లు శ్రీదేవి, ఇన్‌చార్జి పోలీస్ అధికారి గంగాధర్, గ్రామ పెద్దలు సి. శ్రీను, సర్పంచ్, వార్డు సభ్యులు, అంగన్వాడి టీచర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆజాద్ సేవలు చిరస్మరణీయం - జనసేన నేత దాసరి రవిశంకర్



**వేంపల్లె మేజర్‌న్యూస్:** భారతరత్న, దేశ మొట్టమొదటి విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు చిరస్మరణీయం అని జనసేన నేత డా.దాసరి రవిశంకర్ అన్నారు. మంగళవారం స్థానిక ఎంపిపి ఉర్దూ పాఠశాలలో ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

## రైతుల మోటార్ల వద్ద కేబుల్ వైర్లు అపహరించిన దొంగల ముఠా

**లింగాల మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని మురారి చింతల, మరియు దిగువపల్లి గ్రామాలలో సోమవారం రాత్రి రైతుల మోటార్ల వద్ద ఉన్న కేబుల్ వైర్ ను అపహరించిన దొంగలు, రైతులు మాట్లాడుతూ వారం రోజుల్లోనే కొమ్మున్నోతల, తాతిరెడ్డిపల్లి, లోపటనూతల, మురారి చింతల, దిగువపల్లి, గుణకణపల్లి, పలు గ్రామాలలో వరుసగా కేబుల్ వైర్లు దొంగతనాలు జరుగుతున్నాయన్నారు. అలా గత రాత్రి మా గ్రామంలో దాదాపు 38 మంది రైతుల వి కేబుల్ వైర్ అభహరించినట్టు వారు తెలిపారు. అలాగే బోరు వద్ద జాయింట్ చేసుకునేకీ వీళ్ళు లేకుండా కటింగ్ చేసినట్టు ప్రతి రైతు మోటార్ ఎత్తి కేబుల్ జాయింట్ చేసుకోవాలి . మోటర్ ఎత్తాలన్నా ఎత్తినందుకు 1500 ఖర్చు, కేబుల్ వైర్ కు ఒక రైతుకు 3000 వేల నుండి 4000 వేల రూపాయల వరకు అవుతుంది, ఇంచుమించు ఒక్క రైతుకు 5000 నుండి 6000 వరకు ఖర్చు అవుతుందని రైతులు అన్నారు. 38 మంది రైతులది నష్టం దాదాపు 1,50,000 నుండి 1,80,000 వరకు అవుతుందని వారు అన్నారు.ఇలా చేయడం ఇది మూడోసారి, అని వారు ఆవేదం వ్యక్తం చేస్తున్నారు. రైతే రాజు అంటారు. కానీ రైతు రాజు ఎక్కడ రైతు కష్టాలు అన్ని ఇన్ని కాదు, అరటిపంట, కానీ టమోటా పంట కాని, మిర్చి పంట కానీ, గిట్టుబాటు ధర లేక విలపిస్తున్నారు. అలా ఉంటే మళ్లీ ఈ దొంగలతో రైతుకు నష్టం కలిగిస్తున్నారు. అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా ఫలితం శూన్యమని వారు ఆవేదం వ్యక్తం చేశారు. ఈ దొంగల ముఠా బ్యాచ్ ను పట్టుకొని శిక్షించాలని ఇలా చేయకపోతే రైతు అనే వారు అప్పుల్లో కూరుకుపోతారని వారు అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మెయిన్ రహదారులపై సీసీ కెమెరాలు అమర్చి దొంగలను పట్టుకొనేలా చర్యలు చేపట్టాలని రైతులు విన్నపిస్తున్నారు. ఈ కార్యక్రమంలో, సుబ్బారెడ్డి, ముని రెడ్డి, విశ్వనాథరెడ్డి, సన్నపురెడ్డి, గంగాధర్ మాట్లాడారు.

నేటి దినపత్రిక సూర్య www.suryaa.com

గత 19 సంవత్సరాలుగా దిగ్విజయంగా నడుపబడుతున్న నేటి దినపత్రిక సూర్యకు విలేకరులు కావలెను.

కడప జిల్లా : జమ్మలమడుగు, పెద్దముడియం, మైలవరం, వి.ఎన్.పల్లి, గోపవరం

సంప్రదించాల్సిన నెంబర్లు :
9985763242, 8885763242,

# ఆజాద్ త్యాగం చిరస్మరణీయం



**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** స్వాతంత్రోద్యమ నేత, కేంద్ర విద్యా శాఖ మంత్రి గా డాక్టర్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ త్యాగమయ జీవితం చిరస్మరణీయమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ కొనియాడారు. కడప ముస్లిం అనాధ శరణాలయంలో అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా మంగళవారం మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు మయన రహమతుల్లా ఖాన్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు పుస్తకాలు ఇతర సామాగ్రి పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఆజాద్ సేవా నిరతిని ప్రతి ఒక్కరూ ఆచరించాలన్నారు. మహాత్మా గాంధీ, జవహర్లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్ తో కలిసి దేశం కోసం పోరాటం చేశారన్నారు. అంతేకాకుండా తన జీవితం . అనంతరం కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ కడప జిల్లా అధ్యక్షుడు మయాన రహమతుల్లా ఖాన్ మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ ముస్లిం నాయకుల్లో ప్రథమ స్థానంలో నిలిచారన్నారు. ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని పిలుపునిచ్చారు. . ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు సిరాజుద్దీన్, మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమల్ బాషా, ఉపాధ్యక్షుడు మైనుద్దీన్, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఆది పుల్లా పాల్గొన్నారు

# మాడపాటి హనుమంతరావుకు అశ్రునివాళి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక శ్రీరాములు పేటలోని ఉపాధ్యాయ సేవా కేంద్రం లో మాడపాటి హనుమంతరావు 54వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి సుమాంజలి ఘటించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ హనుమంతరావు హైదరాబాద్ నిజాం పాలనలోను ధైర్యంగా తెలుగు భాషా వ్యాప్తికి, సంస్కృతికి, తెలుగు గ్రంథాలయోద్యమానికి ఎనలేని కృషి చేశారని వివరించారు. అందుకే ఆయనను ఆంధ్ర పితామహుడని పిలుస్తారన్నారు. పాత్రికేయునిగా పనిచేశారని, న్యాయవృత్తి చేపట్టి పేదల సంక్షేమం కోసం కృషి చేశారు. గొప్ప కథకునిగా కూడా పేరు తెచ్చుకున్నారని, రైతాంగ జీవనంపై 1912లో హనుమంతరావు రాసిన "ఎవరికి?" కథ సాహితీ ప్రియుల ప్రశంసలు అందుకుంది. వీరి సేవలను గుర్తించిన ఉస్మానియా విశ్వవిద్యాలయం వీరిని గౌరవ డాక్టరేట్ తో సత్కరించిందని గుర్తు చేశారు. అలాగే భారత ప్రభుత్వం పద్మభూషణ్ బిరుదుతో సత్కరించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయం పాలక మండలి సభ్యులు డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి, రాయలసీమ వ్యాయామ శిక్షణ కళాశాల అధ్యాపకులు పంజగల మధుసూదన్ బాబు, కూరపాటి శ్రీనివాసుల రెడ్డి, మరియు షేక్షావల్లి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయాల్లో అధిక రుసుంని నివారించాలి



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** సచివాలయాల్లో అధిక రుసుం లను నివారించేందుకు చర్యలు తీసుకోవాలని ఆప్ జిల్లా కోఆర్డినేటర్ రహంతుల్లా, సహాయ కన్వీనర్ దాదాపీర్ లు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ఇఓ నాగభూషణం రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సచివాలయాల్లో ఆధార్ తదితర సేవలపై ఇష్టానుసారంగా ప్రజల నుంచి రుసుంని వసూలు చేస్తున్నారని, వీటిని నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని ఇఓ ని కోరామన్నారు. ఆయా సేవలకు సంబంధించి నిర్ధారిత ధరలను నోటిస్ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. వీటిపై తక్షణమే చర్యలు తీసుకుంటామని ఇఓ హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో ఆప్ సభ్యులు గౌస్, గఫార్ పాల్గొన్నారు.

# అబుల్ కలాంను ఆదర్శంగా తీసుకోవాలి

పులివెందుల మేజర్‌న్యూస్ : భారతరత్న ,ప్రథమ కేంద్ర విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ,పులివెందుల నందు జన విజ్ఞాన వేదిక అధ్వర్యంలో ఎర్పాటు చేసిన జాతీయ విద్యా దినోత్సవం ' సదస్సు కు ముఖ్య అతిధిగా విచ్చేసిన డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.శ్రీనివాసులు ,జూనియర్ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ బి.శ్రీనివాసులు , మండల విద్యాధికారి రామానాయుడు మరియు జన విజ్ఞాన వేదిక జాతీయ సమాచార కార్యదర్శి పి.సనావుల్లా తదితరులు మాట్లాడుతూ.. " స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు చిరస్మరణీయమని, ఎందరో మహానుభావులు కులాలు, మతాలకు అతీతంగా స్వాతంత్ర్య ఉద్యమానికి నడిపించి ధన ,మాన ప్రాణాల త్యాగాల ఫలితమే నేటి స్వాతంత్ర్యం అని.. అందులో బహుముఖ ప్రజ్ఞాశాలి విద్యావేత్త మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారి త్యాగాలు మరువ లేనివి అని... ప్రథమ కేంద్ర విద్యా శాఖ మంత్రి గా దేశాన్ని విద్యారంగంలో అగ్రగామి నిలిపేందుకు.. ఐ.ఐ.టి,యు.జి.సి లను ఎర్పాటు చేసిన ఘనత తనదేనని...సాంకేతిక విద్యకు ప్రోత్సాహకంగా 'ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్' ను స్థాపించారని, అటు విద్యారంగంలో శాస్త్ర, సాంకేతిక, స్త్రీ విద్యాభివృద్ధికి కృషి చేస్తూనే, కళారంగంలో తన ఆసక్తిని ప్రదర్శించారని,. 'సాహిత్య అకాడమీ', 'సంగీత నాటిక అకాడమీ', 'లలిత కళా అకాడమీ', 'లలితకళా అకాడమీ' ను స్థాపించారని కొనియాడారు. ఆయన సేవలను గుర్తించి భారతప్రభుత్వం అత్యున్నత పురస్కారం 'భారత రత్న' తో గౌరవించిందని అటువంటి మహనీయుల ను ఆదర్శం గా తీసుకొని ప్రతి ఒక్కరూ దేశ సేవ చేయాలని పిలుపునిచ్చారు. తదనంతరం జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా.. జన విజ్ఞాన వేదిక అధ్వర్యంలో.. ఎకోపాధ్యాయురాలుగా ఎన్నో సంవత్సరాలు పాఠశాల లను చక్కగా నిర్వహించి నేడు ఆ పాఠశాల ను ఆదర్శ ప్రాథమిక పాఠశాల గా తీర్చిదిద్దిన అంకిత భావంతో పనిచేస్తున్న. శ్రీమతి సయ్యద్ షాహీన్ నాజ్ కు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పురస్కారాన్ని , జ్ఞానపిక లతో ఘనంగా సన్మానించారు. ఉపన్యాస, వ్యాస రచన విజేతలకు బహుమతులు మెమెంటో, ప్రశంసా పత్రాలు అందించి అభినందించారు. ఈ కార్యక్రమం లో జన విజ్ఞాన వేదిక నాయకులు యూనస్, అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి ఎన్నికైన షహీన్




# పంటలు నీట మునిగిన రైతులను ఆదుకోవాలి

## వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల మండల పరిధిలోని టేకూరుపేట, తోకలపల్లె, సూరిసిద్ధపల్లె, ఎర్రసాల, తిమ్మారెడ్డి పల్లె, దాసరి పల్లె, కవలకుంట్ల తదితర గ్రామాల రైతుల పట్టా భూములు దాదాపు 1200 ఎకరాలు పంట పొలాలు నీట మునిగాయని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్వేష్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ వీరయ్య జిల్లా కమిటి సభ్యులు వీరభద్రుడు డిమాండ్ చేశారు. మంగళవారం ఉదయం పోరుమామిళ్ల పెద్ద చెరువు క్రింద నష్టపోయిన రైతుల గ్రామాలను సందర్శించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్వేష్ వీరయ్య మాట్లాడుతూ ప్రతి ఏటా బ్రహ్మ సాగర్ నీళ్ల బద్వేల్ చెరువుకు నింపే క్రమంలో పోరుమామిళ్ల పెద్ద చెరువు క్రింద తొమ్మిది గ్రామాలు 12000 ఎకరాలు సన్నకారు చిన్నకారు రైతులు పట్టా భూములు నీళ్లలో మునిగిపోతు న్నాయి ఇప్పటివరకు పరిపాలించిన ప్రభుత్వాలు కాంగ్రెస్ తెలుగుదేశం వైసీపీ ప్రస్తుత కూటమి ప్రభుత్వం వందలాదిమంది రైతులు నష్టపోతున్న వారి భూముల న వ ం న ్య ల న ం వ ట్టిం చ ం కో వ ట ం లేదన్నారు. రెవెన్యూ అధికారులు ఇరిగేషన్ అధికారులు నిర్లక్ష్యంగా రైతుల పొలాలలోకి నీళ్లు వదిలేస్తున్నారని అన్నారు. చెరువు కు ఆనకట్ట లేకపోవడం చెరువు కెపాసిటీ మించి నీళ్లు వదులుతున్నారు. 1200 ఎకరాలు పంట పొలాలన్నీ మునిగిపోతున్నాయి తొమ్మిది గ్రామాల రైతులు పండించిన పంటలు ప్రతి ఏడాది కోట్ల రూపాయలు రైతులు పండించిన పంటలుమునిగిపోతున్నాయి సమంజసం కాదన్నారు.బద్వేల్ చెరువుకు నీళ్లు నింపాలని అధికార పార్టీ నాయకులకు ఆశ ఉన్నది తప్ప పోరుమామిళ్ల చెరువు క్రింద 1200 ఎకరాల రైతులు నట్టేట్లో మునిగిపోతున్నారు వారి కి నష్టపరిహారం ప్రభుత్వం ద్వారా ఇప్పించాలని ,చిత్తశుద్ధి ఏమాత్రం కనిపించడం లేదన్నారు కాబట్టి వెంటనే రాష్ట్ర ప్రభుత్వం నష్టపోయిన రైతులకు 2013 భూ సేకరణ చట్ట ప్రకారం నష్టపరిహారం రైతులకు చెల్లించాలని ఈనెల 17వ తేదీ సోమవారం ఉదయం తాసిల్దార్ కార్యాలయం వద్ద రైతుసంఘం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వీరభద్రుడు నిర్వాసితులు అయిన రైతులు కల్లూరు రాజారెడ్డి , రమణారెడ్డి పరుచూరి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర దాసరి వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ సొసైటీ డైరెక్టర్‌గా గోవిందు సుబ్బయ్య నియామకం



**ఖాజీపేట మేజర్‌న్యూస్ :**మండల పరిధిలోని పూసలకొట్టాలు గ్రామానికి చెందిన టిడిపి నాయకులు గోవిందు సుబ్బయ్యను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దాసరి వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ సొసైటీ డైరెక్టర్ గా రాష్ట్ర ప్రభుత్వం నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారని ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పూసల కొట్టాలు గ్రామస్తులు అంకాలమ్మ గుడి వద్ద గోవిందు సుబ్బయ్య ను పూలమాలలతో సత్కరించారు. గోవిందు సుబ్బయ్య మాట్లాడుతూ ఈ పదవి రావడానికి సహకరించిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, రాష్ట్ర గ్రంథాలయ శాఖ డైరెక్టర్, మండల అధ్యక్షుడు లక్ష్మిరెడ్డికి, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు, టిడిపి అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సరైన ప్రణాళికతోనే గ్రామాల అభివృద్ధి



**చెన్నూరు మేజర్‌న్యూస్:** గ్రామాల అభివృద్ధికి సరైన ప్రణాళిక ఎంతో కీలకమని ఫ్యాకల్టీ అధికారి సరళఅన్నారు.మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ సభాభవనంలో కార్యదర్శులు, డిఎల్పిఓలు,డిఎల్టిఓలకు లక్ష్యాలలో భాగంగా థీమ్5 పరిశుభ్రత,పచ్చదనం, హరిత గ్రామం పై శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి,ప్రిన్సిపల్ డిపిఆర్‌సి ఓబులమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో త్రాగునీరు, రహదారులు,పర్యావరణ పరిరక్షణ,పరిశుభ్రత,పచ్చదనం వంటి మౌలిక వసతులు ప్రజలకు చేరేటట్లు అధికారులు సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. గ్రామాల్లో పేదరికం లేకుండా సామాజిక న్యాయం,భద్రత కల్పించే విధంగా పనిచేయాలని, సుస్థిర అభివృద్ధి సాధనలో ప్రతి అధికారి బాధ్యతగా వ్యవహరించాలని ఆమె పేర్కొన్నారు. ఎస్‌డబ్ల్యూపిసీ ద్వారా సేకరించే తడి చెత్త,పొడి చెత్తను శాస్త్రీయ పద్ధతుల్లో వేరు చేసి ఉపయోగకరమైన ఎరువులను తయారు చేసి రైతులకు అందిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో డిపిఓ రాజ్యలక్ష్మి,డిఎల్డీవో వీవీ శేషయ్య,జిల్లా ఇంచార్జ్ అధికారి మైథిలి,జిల్లా కోఆర్డినేటర్ రమణారెడ్డి,ఎంపీడీవో కిరణ్ మోహన్‌రావు,డీటీఎం,డిపిఆర్సి ఆర్పీలు,ఎఫ్టిసిలు,జిల్లా మొత్తం ఎంపీడీవోలు,డిప్యూటీ ఎంపీడీవోలు పాల్గొన్నారు.

## పకృతి వ్యవసాయంపై రైతులు దృష్టి పెట్టండి

**కలసపాడు మేజర్‌న్యూస్ :** కలసపాడు మండలం సిద్దుమూర్తి పల్లి గ్రామంలో పొలంపిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం లో కలసపాడు మండల వ్యవసాయ అధికారి విజయ్ కుమార్ మాట్లాడుతూ వరి పంటలో ఈ సమయంలో వచ్చే మానిపండు తెగులు గమనించి దానికి గాను కార్బన్డిజం 2 లీ॥ లేదా కాపర్ ఆక్సీ క్లోరైడ్ 2.5గ్రాలీ॥ పిచికారీ చేసుకోమని తెలిపారు. ముందస్తు చర్యలో భాగంగా విత్తనశుద్ధి చేసిన విత్తనాలు నాటుకోమని తెలపడం జరిగినది, అదేవిదంగా రసాయన ఎరువులు వాడకం తగ్గించి ప్రకృతి వ్యవసాయ పద్ధతులపైన దృష్టిసారించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తకలసపాడు వ్యవసాయ సహాయకులు రైతులు పాల్గొన్నారు.

## నేడు గుంతపల్లె సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ అంతరాయం

### డి.ఈ. కుళ్ళయప్ప - ఏయి మేరీ షర్మిలా రాణి



బద్వేల్ రూరల్, మేజర్‌న్యూస్: నేడు గుంతపల్లె సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ అంతరాయం కలుగుతుందని డిఈ కుళ్ళయప్ప ఏయి మేరీ షర్మిలా రాణి పత్రికా ప్రకటనలుతెలిపారు. ఈ సందర్భంగా వారు తెలుపుతూ బుధవారం ఆర్ డి ఎస్ ఎస్ బ్రేకర్ పెట్టుటకు బుధవారం మధ్యాహ్నం 02.00 నుండి 05:00 గంటల వరకు 33/11కెవి సబ్ష్టేషన్ అయినటువంటి గుంతపల్లి, సబ్ష్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలకు మరియు వ్యవసాయానికి విద్యుత్ సరఫరా అంతరాయం ఉంటుంది. కావున ప్రజలు అందరూ సహకరించ వలసినదిగా వారు కోరడమైనది.

## మండల యస్.టి. సెల్ అధ్యక్షుడుగా తిరుపాల్ నాయక్ నియామకం



**చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్ :** చింతకొమ్మదిన్నె మండలం ఏఎల్ కాలనీకి చెందిన తిరుపాల్ నాయక్ తెలుగుదేశం పార్టీ మండల ఎస్టీ సెల్ కన్వీనర్‌గా నియమితులయ్యారు. ఈ విషయాన్ని పార్టీ నాయకులు అధికారికంగా ప్రకటించారు. నేడు కమలాపురం పార్టీ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేయనున్నారు. నియామకం సందర్భంగా తిరుపాల్ నాయక్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఈ ముఖ్య బాధ్యతలను అప్పగించిన తెలుగుదేశం పార్టీ పెద్దలకు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నర్సింహారెడ్డికి, ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డికి, మండల నాయకులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రజలకు న్యాయం చేయడానికి నా వంతు కృషి చేస్తానని తిరుపాల్ నాయక్ తెలిపారు.

## కొత్త మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తున్న వైసిపి



**కలసపాడు, మేజర్‌న్యూస్:** కలసపాడు మండలం పుల్లారెడ్డిపల్లి పంచాయతీ నందు ప్రస్తుత కూటమి ప్రభుత్వము కొత్త మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ వైసిపి పార్టీ చేపట్టిన "కోటి సంతకాల సేకరణ కార్యక్రమం" డి. సి. గోవిందరెడ్డి "ఎమ్మెల్సీ "బద్వేల్ ఎమ్మెల్యే సుధా సూచనల మేరకు మండల అధ్యక్షులు సగిలి సుదర్శన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు అంకన్న గురివి రెడ్డి, చిత్త రాజశేఖర్ రెడ్డి, ఉప మండల అధ్యక్షుడు అన్నారెడ్డి విజయభాస్కర్ రెడ్డి, నారాయణరెడ్డి పుల్లారెడ్డిపల్లి పంచాయతీ నాయకులు అబ్రహం చంటి ఆవులయ్య, బాలగురయ్యా, గుర్రప్ప, మహిళలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# రాయలసీమ అభివృద్ధికి నిధులు కేటాయించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కూటమి ప్రభుత్వం

### రాయలసీమ అభివృద్ధి ధ్యేయంగా సిపిఐ ఎంఎల్ లిబరేషన్ 9వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

### సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా స్టాండింగ్ కమిటీ మెంబర్ ఎస్.చంద్రశేఖర్




**బద్వేల్, మేజర్‌న్యూస్:** చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు రాష్ట్ర అభివృద్ధి, సంపద సృష్టి సంక్షేమం తెస్తామని చెప్పి రాయలసీమ అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజ్ ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన డబల్ ఇంజన్ సర్కార్ అభివృద్ధికి ఏమాత్రం అడుగులు వేయకపోవడం మరో మారు రాయలసీమ ద్రోహులుగా మిగిలిపోతున్నారని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా స్టాండింగ్ కమిటీ మెంబర్ ఎస్.చంద్రశేఖర్, జిల్లా కమిటీ సభ్యులు కే. జకరయ్యలు అన్నారు.డిసెంబర్ 6, 7 తేదీలలో కడప నగరంలో జరుగుతున్న 9వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని అందుకు సంబంధించిన బుక్లెట్లను ఆ పార్టీ కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సూపర్ సిక్స్ అన్నింటిని అమలు చేస్తామని చెప్పి సూపర్ సిక్స్ గాలికి వదిలేసారని రాష్ట్ర అభివృద్ధి అంతా పోలవరం, అమరావతి చుట్టూ తప్ప రాయలసీమ జిల్లాలకు ఒరిగిందేమీ లేదని వారు ఎద్దేవా చేశారు.రాయలసీమలో పెండింగ్ ప్రాజెక్టులు పరిశ్రమలో కడప ఉక్కు ఫ్యాక్టరీ వంటి సమస్యలు పరిష్కరించకుండా 17 నెలలోనే రాష్ట్ర ఖజానాను అప్పుల ఖజానాగా మార్చారే తప్ప రాయలసీమకు వరగబెట్టిందేమీ లేదన్నారు. ఈ నేపథ్యంలో రాయలసీమ జిల్లాలో ఉన్నటువంటి సమస్యల పరిష్కారం కొరకు సిపిఐ ఎంఎల్ లిబరేషన్ 9వ రాష్ట్ర మహాసభలు వేదిక కాబోతున్నాయని ఆ రాష్ట్ర మహాసభలలో రాయలసీమ జిల్లాలో ఉన్నటువంటి సమస్యలపై చర్చించి భవిష్యత్తు పోరాటాలకు నాంది పలుకుతామని వారన్నారు. ముఖ్యంగా కడప జిల్లాలో పారిశ్రామిక రంగం రియల్ ఎస్టేట్ వ్యాపారం వంటి పూర్తిగా వెనుకబడిపోయాయని ఇందుకు కారణం అమరావతి పోలవరం చుట్టూ తిరుగుతూ కోట్లాది రూపాయలు రాష్ట్ర ఖజానాన్ని ఆ రెండు ప్రాంతాలకు ఖర్చు పెట్టడంతో రాయలసీమ ప్రాంతానికి ఏ ఒక్క రూపాయి నిధులు కేటాయించకపోవడంతో ఈ ప్రాంతంలో నిరుద్యోగ సమస్య పెరిగిపోతుందని వారన్నారు. సూపర్ సిక్స్ లో ఉన్నటువంటి నిరుద్యోగ భృతి అమలు చేయకపోవడం 18 సంవత్సరాలు నిండినటువంటి ప్రతి మహిళకు నెలకు 1500 చొప్పున ఇస్తామని చెప్పినటువంటి పథకం అమలు చేయకపోవడంతో సూపర్ సిక్స్‌లో ఉన్న హామీలను ఏ మేరకు అమలు చేశారో అర్థమవుతుందని వారన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం చంద్రబాబు కూటమి ప్రభుత్వం సంపదలను కార్పొరేట్ సంస్థలకు ఇచ్చే కార్యక్రమంలో ఉన్నారని వారన్నారు. సూపర్ సిక్స్ సూపర్ ఫ్లాప్ గా మిగిలిపోయాయి తప్ప ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదని వారు ఎద్దేవా చేశారు. మెంతా తుఫాన్ తో నష్టపోయిన కడప రాయలసీమ ప్రాంత రైతాంగానికి ఇన్సూరెన్స్ రూపంలో గానీ నష్టపరిహారం గాని ఒక్క రూపాయి ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. తక్షణమే పంట నష్టపరిహారం చెల్లించి ఇప్పుడు పెట్టబోయే పంటలకు ఎరువులు, మందులు,విత్తనాలు వంటివి ప్రభుత్వమే ఆర్బికల్ ద్వారా ఉచితంగా ఇవ్వాలని ప్రతి రైతుకు బ్యాంకుల ద్వారా వడ్డీ లేని రుణాలను లక్ష రూపాయల వరకు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో వెనుకబడిన రాయలసీమ ప్రాంతమైన కడప నగరంలో డిసెంబర్ 6 తేదీ జరిగే ర్యాలీ బహిరంగ సభలో వందలాదిమంది ఈ నియోజకవర్గ ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని ఈ మహాసభలకు జాతీయ కార్యదర్శి, పార్లమెంటు సభ్యులు హాజరవుతున్నారని, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని తమ సమస్యల పరిష్కారం కోసం హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏరియా కమిటీ సభ్యులు రామరాజు, కే. బాబు, ఎం. విజయ రావు, సి. నారాయణ,ఐ. శివరాం నాయకులు సుబ్బయ్య, చెన్నయ్య, గుర్రప్ప, జాన్ రమణయ్య, పోలయ్య,మహబూబ్ బాషా, శ్యామ్సన్, చిట్టిబాబు, జేమ్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌టియు రాష్ట్ర కౌన్సిలర్లు, జిల్లా కార్యవర్గ సభ్యుల ఏకగ్రీవంగా ఎన్నిక




పోరుమామిళ్ల మేజర్ న్యూస్.: వేంపల్లె లో ఎస్ టి యు 79 వ కడప జిల్లాకౌన్సిల్ సమావేశంలో రాష్ట్ర కౌన్సిలర్ల గా పోరుమామిళ్ల మండలానికి చెందిన చంద్రహాసరెడ్డి మరియు మండల అద్యక్షులు గా పనిచేసిన కె. పుల్లయ్య ను రాష్ట్ర కౌన్సిలర్లు గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం తో పాటు , జిల్లా కార్యవర్గ సభ్యులు గా సి. వెంకట రెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు గా గురయ్య, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి గా శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శిగా రమణ,రీజనల్ కో-కన్వీనర్ గా మరియు కమిటీ సభ్యులు గా నారాయణ రెడ్డి, రఘు రామిరెడ్డి, రాజ, మహానంది లను ఏకగ్రీవంగా ఎన్నుకున్న ట్లు పోరుమామిళ్ల ఎస్ టి యు మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జయరామిరెడ్డి, అబ్దుల్ హుసేన్ లు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన బాధ్యులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా పనిచేసి, సంఘ పురోభివృద్ధికి పాటు పడతామని తెలియజేస్తూ, మమ్మల్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడానికి సహకరించిన ఎస్ టి యు మండల కార్యవర్గ సభ్యులు, రీజియన్ బాధ్యులు, జిల్లా, రాష్ట్ర నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు.

## మున్సిపాలిటీ పరిధిలోవీధి కుక్కల నివారణ కొరకు ప్రత్యేక సమావేశం

### బద్వేల్ మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి..




బద్వేల్ మేజర్ న్యూస్: బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోవీధి కుక్కల నివారణ పై అత్యవసర సమావేశాన్నిబద్వేల్ మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి మంగళవారం నిర్వహించారు. బద్వేల్ పురపాలక కార్యాలయం నందు మునిసిపల్ కమీషనర్ నరసింహారెడ్డి గారి అధ్యక్షతన వీధి కుక్కల నివారణ సందర్భంగా అధికారుల కమిటీ ఏర్పాటు చేయడం జరిగినది.ఈ కమిటీ ఎనిమిది వారాల లోపు మున్సిపాలిటీ పరిధిలో సంచరిస్తున్న వీధి కుక్కలు పై తగు చర్యలు తీసుకుంట మని తెలిపారు.ప్రజలు ఎవరూ కూడా వీధుల్లో వీధి కుక్కలకు తినుబండారాలు పెట్టరాదాని ప్రజలనువిన్నవించుకుంటున్నారు.

అంతేకాకుండా ర్యాష్ గా బిహేవ్ చేస్తున్న కుక్కలకు షెల్టర్ కూడా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మునిసిపల్ ఆఫీస్ నందు హెల్ప్ లైన్ కూడా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.ఆవులు, గేదెలు రోడ్లపైకి రాకుండా యజమానులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ లింగప్ప, మండల విద్యాశాఖ అధికారులు చెన్నయ్య,ప్రేమీల వెటర్నరీ ఎ.డి నాగభూషణం, డాక్టర్ లు, మునిసిపల్ డీఈఈ సుమన్ రెడ్డి ,స్కూల్ క రెస్పాండెంట్లు, పబ్లిక్ హెల్త్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హుండీల ద్వారా 36 లక్షల 38 వేలు ఆదాయం

బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్: జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి మఠం లో మూడు నెలలలో 6 హుండీల లెక్కింపు చేయగా ఆదాయం 36,38,302 రూపాయలు బంగారం 70 గ్రాముల 220 మిల్లీ గ్రాములు వెండి 450 గ్రాములు వచ్చినట్లు డిప్యూటీ కమిషనర్ పట్టెం గురు ప్రసాద్ తెలిపారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో పూర్వపు మఠాధిపతి కుమారుడు శ్రీ వెంకటాద్రి స్వామి, అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్, మఠం మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి, భక్తులు, సేవా సమితి వారు , మఠం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎంపీజే ఆధ్వర్యంలో జాతీయ విద్యా దినోత్సవం



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని కొత్త కొట్టాల ఉర్దూ హైస్కూల్లో ఎంపీజే ఆధ్వర్యంలో నవంబర్ 11 మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా కేంద్ర ప్రభుత్వం దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా పని చేసినందుకు గుర్తింపుగా దేశవ్యాప్తంగా 2008 నుంచి నవంబర్ 11న జాతీయ విద్యా దినోత్సవం జరుపుకోవాలని దేశ, ప్రజలను రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశాలు జారీ చేయడం జరిగింది. అప్పటినుండి ప్రతి సంవత్సరం నవంబర్ 11న దేశవ్యాప్తంగా విద్యా దినోత్సవం, జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది, ఈ ఆదేశానుసారం ఎంపీజే కూడా విద్యను ప్రోత్సహిస్తూ 9,10 తరగతుల పిల్లలకు మౌలానా అబుల్ కలాం ఆజాద్ చరిత్ర గురించి వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు మొదటి, రెండో, ముడవా బహుమతిగా హాట్ బాక్స్ లు 6 మంది కి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ సలీం అయూబ్ ఖాన్ మాట్లాడుతు దేశంలో అక్షరాస్యతలో మిజోరం 98.2% మొదటి స్థానంలో ఉండగా ఆంధ్రప్రదేశ్ 72.6% చివరి స్థానంలో ఉండడంతో ఆందోళన వ్యక్తం చేశారు ఈ విషయంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చొరవ తీసుకొని రాష్ట్రాన్ని ప్రథమ స్థానంలో పెట్టాలని కోరారు పిల్లలకు విద్య యొక్క ప్రాముఖ్యత చెడు వెషణాలకు దూరంగా ఉండాలని విద్య యొక్క లాభాలను పిల్లలకు వివరించారు భవిష్యత్తులో విద్యలో రాణించి దేశానికి సేవ చేయాలని మరో మౌలానా అబుల్ కలాం ఆజాద్, అబ్దుల్ కలాం ఆజాద్ లాగ ఎదగాలని సూచించారు. గౌరవ అతిథిగా విచ్చేసిన ఎంఈఓ 2 శోభారాణి మాట్లాడుతూ ఇప్పుడు న్న ఇప్పుడున్న పరిస్థితుల్లో అమ్మాంఇలు ముందంజలో ఉన్నారు చదువులో అబ్బాయిలు వెనుకబడి ఉన్నారు భవిష్యత్తులో అబ్బాయిలు కూడా విద్యలో రాణించాలని పిల్లలను ఉద్దేశించి మాట్లాడారు. జిల్లా అధ్యక్షుడు జాకీర్ ఉమ్రి మాట్లాడుతూ మౌలాన అబుల్ కలాం ఆజాద్ దేశానికి సేవ చేసిన సేవలను పిల్లలకు వివరించారు చివర్లో స్కూల్ హెడ్మాస్టర్ వీరారెడ్డి మాట్లాడుతూ ఎంపీజే సంస్థ వారు చెప్పినట్లు మీరు విద్యలో రాణించి స్కూల్ కు మంచి పేరు తీసుకురావాలని మౌలాన అబుల్ కలాం ఆజాద్ చేసిన సేవలు గుర్తింపుగా ఎంపీజే వారు ఈ కార్యక్రమాన్ని చేయడం అభినందించదగ్గ విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు హుస్సేన్ బాష, ఉపాధ్యక్షుడు నజీర్, కార్యదర్శి రఫీ,సభ్యులు ముక్తార్ ఫరహాన్ కోశాధికారి ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు. 0

## చాపాటి లక్ష్మి నారాయణ రెడ్డిపై కూటమి ప్రభుత్వం కక్ష సాధింపులు తగునా?



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్: పోరుమామిళ్ల మండలం రంగసముద్రం గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వే నెంబర్ 1194 నందు ఉన్న పొలంలో దాదాపు 55 సంవత్సరాలుగా పంట సాగు చేస్తూ జీవనం సాగిస్తు వ్యాపార నిమిత్తం 2007 వ సంవత్సరం లో ఒక చిన్న స్విమ్మింగ్ ఫూల్ ను వైయస్సార్సీపి జిల్లా కార్యదర్శి చాపాటి లక్ష్మి నారాయణ రెడ్డి నిర్మించుకుని జీవనం సాగిస్తున్నారు. ఇపుడు వచ్చిన కూటమి ప్రభుత్వం రెడ్ బుక్ రాజ్యాంగం తో వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ లో చురుకుగా ప్రతి కార్యక్రమంలో పాల్గొంటున్నానని తనపై కక్ష సాధింపు చర్యలో భాగంగా స్విమ్మింగ్ ఫూల్ ని పడగొట్టాలని కూటమి నాయకులు ప్రయత్నాలు చేస్తున్నారని చాపాటి తెలిపారు. ఈ విషయంపై రెవెన్యూ ఇన్స్పెక్టర్ ను వివరణ కోరగా ఈ స్థలంపై కోర్టు నుండి స్టేటస్ కో ఉత్తర్వులు తెచ్చారని, ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తానని ఆయన తెలిపారు.

## విద్యార్థులు పరీక్షలలో సమయపాలన పాటించాలి

### లయోలా కాలేజీ మాజీ వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ అమల్ రాజు



కలసపాడు, మేజర్‌న్యూస్: నేటి విద్యార్థులు రానున్న పదవ తరగతి పరీక్షలలో సమయపాలన పాటించి మంచి ఫలితాలను అందించాలని పులివెందుల లయోలా కాలేజ్ మాజీ వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ అమల్ రాజ్ అన్నారు. మంగళవారం కలసపాడు పట్టణంలోని సెయింట్ ఆంటోనీస్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. ఆయన రాకతో ఆయన పూర్వ విద్యార్థి అయిన పాఠశాల కరస్పాండెంట్ చిత్తా, రాజశేఖర్ రెడ్డి మరియు వారి సతీమణి చిత్త, ప్రభావతి సంతోషంతో ఆహ్వానం పలికారు. అనంతరం ఆయన పదవ తరగతి విద్యార్థులతో స్వతంత్ర పరతంత్ర విషయాలపై విద్యార్థులకు అవగాహన కలిగేలా చర్చించారు. ముఖ్యంగా సమయపాలన, క్రమశిక్షణ, బాధ్యత , తొందరపాటుతనం తద్వారా వచ్చే అనర్థాలను గురించి, ఇలా అనేక నైతిక విలువలతో కూడిన సమాచారాన్ని విద్యార్థులకు అందించారు. అనంతరం కరస్పాండెంట్, చిత్త ,రాజశేఖర్ రెడ్డి ప్రిన్సిపల్ చిత్తా ప్రభావతి ఇరువురు కలిసి ఆయనకు శాలువతోను మరియు పూలమాలలతో అభినందించారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు మహబూబ్ బాషా, తెలుగు భాషా పండితులు. సిహెచ్, వెంకటేశ్వర్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రసాద్ రావు, పాల్గొన్నారు.

## విద్యార్థుల్లోని సృజనాత్మక శక్తిని వెలికి తీయాలి



కలసపాడు, మేజర్‌న్యూస్: నేటి పోటీ తత్వ ప్రపంచంలో చిన్నారి విద్యార్థిని విద్యార్థుల్లో చైతన్యం తెచ్చేందుకు మరియు వారిలోని సృజనాత్మక శక్తిని వెలికి తీసేందుకు విద్యార్థుల మధ్య పోటీలు ఎంతో అవసరమని, పాఠశాల ప్రిన్సిపల్ చిత్తా, ప్రభావతి తెలిపారు. మంగళవారం పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు విత్తనాలతో మరియు ఆకులతో, వినాయకుడు, శివుడు ,ఇలా అనేక రకాలైన బొమ్మలను తయారు చేసి అందరినీ ఆనందింప చేశారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతి ప్రధానం చేస్తామని తెలిపారు.

## ఘనంగా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు



ఖాజీపేట, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన బస్టాండ్ సెంటర్లో మంగళవారం అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఖాజీపేట మైనార్టీ నాయకులు షేక్ హాజీ గౌస్ ఆధ్వర్యంలో జరిగాయి. అనంతరం చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా షేక్ హాజీ గౌస్ మాట్లాడుతూ.. భారతరత్న, కేంద్ర తొలి విద్యాశాఖ మంత్రి అబుల్ కలాం ఆజాద్ 11 ఏళ్ళ విద్యాశాఖ మంత్రిగా ఆజాద్ ఎనలేని సేవలు అందించి, జాతీయ విద్యా విధానం అమలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ గున్నంపాటి వెంకటరమణ, రచయిత షేక్.ఇంతియాజుద్దీన్, ఆల్ ఇండియా కళారంగం ఖాజీపేట మండల అధ్యక్షుడు వై రామయ్య, ఆర్టిస్టు చంద్రాయుడు, కళాకారుడు శిబిరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రామాయపల్లెలో కోటి సంతకాల కార్యక్రమం



పోరుమామిళ్ల,మేజర్‌న్యూస్: పోరుమామిళ్ల పంచాయతీ పరిధిలోని రామాయపల్లి గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సిఎం భాషా ఆధ్వర్యంలో నాలుగో సచివాలయం పరిధిలో ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా 'కోటి సంతకాల సేకరణ' కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పార్టీ మండల అధ్యక్షులు సీఎం భాష, జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపీపీ చెన్ను రాజశేఖర్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల ఆరోగ్య రక్షణకు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుందని గుర్తుచేశారు. పేదలకు మెరుగైన వైద్య సేవలు, వైద్య విద్య అందుబాటులోకి తేవడానికి రూ.8 వేల కోట్ల వ్యయంతో ప్రతి జిల్లాలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలు స్థాపించారని తెలిపారు.2019 వరకు రాష్ట్రంలో 12 ప్రభుత్వ మెడికల్ కళాశాలలు మాత్రమే ఉండగా, జగన్ పాలనలో 2023-24 నాటికే ఐదు కొత్త కళాశాలల్లో తరగతులు ప్రారంభమయ్యాయని చెప్పారు. అయితే ప్రస్తుత కూటమి ప్రభుత్వం వాటిని ప్రైవేటీకరణ దిశగా నడిపిస్తోందని తీవ్రంగా విమర్శించారు.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు 12వ తేదీ 'కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమం' ప్రారంభించామని, ప్రజలందరూ కార్యక్రమంలో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. పంచాయతీ స్థాయిలో ప్రతి ఇంటికి వెళ్లి సంతకాల సేకరణతో పాటు 'ప్రజా వైద్యం.. ప్రజల హక్కు' పేరుతో కరపత్రాలు పంపిణీ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు పొదిలి మస్తాన్ మనీ, ఎంపీటీసీలు ఇషాక్ , గురప్ప, జిల్లా యూత్ కార్యదర్శిజగదీశ్ రెడ్డి, పెసల గణేష్, శివయ్య, బాలుడు, అల్లూరి రవి, షరీఫ్, అబ్జర్వర్ రామయ్య, అంజి, హరికృష్ణ, చిన్న నారాయణ ,చిన్న ఓబయ్య, సూర్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో బాంబు పేలుడు అమానవీయ చర్య

### ఖాజీపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డాక్టర్ ఫయాజ్

ఖాజీపేట మేజర్‌న్యూస్: ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో సోమవారం సాయంత్రం జరిగిన కారు బాంబు పేలుడు దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ దారుణ ఘటనలో 13 మంది ప్రాణాలు కోల్పోగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు.ఈ ఘటనపై ఖాజీపేట కాంగ్రెస్ మండలాధ్యక్షుడు డాక్టర్ ఫయాజ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, "ఇది అమానవీయ పిరికిపంద చర్యఅని, దేశంలో కల్లోలం సృష్టించాలనే ఉద్దేశ్యంతో కొన్ని ఉగ్రవాద సంస్థలు ఈ ఘోర ఘటనకు పాల్పడ్డాయి అని అన్నారు.మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ, వారి ఆత్మలకు శాంతి చేకూరాలని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని ఆయన తెలిపారు.ఇలాంటి దారుణ ఘటనలు దేశ శాంతి భద్రతలకు ముప్పుగా మారకముందే కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి" అని డాక్టర్ ఫయాజ్ అన్నారు.

## బాలికల సంక్షేమం కోసం అందరూ కృషి చేయాలి: సిడిపిఓ శ్రీలత



కమలాపురం మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఎంపీడీవో సమావేశం భవనం నందు 'బేటీ బచావో%-%బేటీ పడావో',బాలికల భవిష్యత్తు, కార్యక్రమం సిడిపిఓ శ్రీలత ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా సిడిపిఓ శ్రీలత మాట్లాడుతూ, బాలికల సంక్షేమం కోసం, అందరూ కృషి చేయాలి మరియు,"భారతదేశంలో 1960 నుండి లింగ సమతుల్యత తగ్గింది. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2015 జనవరి 22న హర్యానా రాష్ట్రంలోని పానిపట్ జిల్లాలో ఈ పథకాన్ని ప్రారంభించారు" అని తెలిపారు.ఈ పథకం ముఖ్య ఉద్దేశం లింగవివక్షత నిర్మూలన, బాలికల విద్యాభివృద్ధి, సామర్థ్యాన్ని పెంపొందించడం అని పేర్కొన్నారు. అనంతరం ఎంఈఓ సుహాసిని మాట్లాడుతూ, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి బాల్యవివాహాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. తల్లిదండ్రులు పిల్లలను చదువులో ప్రోత్సహించి వారికి తగిన సాయం అందించాలని సూచించారు. ఏపీఎం గంగాధర్ మాట్లాడుతూ, బాల్యవివాహాలు జరగక ముందే జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. బాలికలకు స్వేచ్ఛా వాతావరణం కల్పించి వారితో తల్లిదండ్రులు స్నేహపూర్వకంగా మెలగాలని సూచించారు.మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మేరీ సుజాత మాట్లాడుతూ, సెక్స్ రేషియో పెంపుకు కృషి చేయాలని, పిసిపి ఎన్ డిటి చట్టంపై ప్రజల్లో అవగాహన పెంచి భ్రూణహత్యలను నివారించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లాయర్ ఉమా, ఐసిడిఎస్ సూపర్వైజర్ సుబ్బమ్మ, తదితరులు పాల్గొన్నారు.